శ్రీరస్తు.

శ్రీమత్ వెంకటవరదయ్యాస్వామి సద్గురుభ్యోన్నమః.

శ్రీ రాఘవనామ సంకీర్తనలు.



చెంగల్పట్టుజిల్లా తిరువళ్లూరుతాలూకా

కస్బా తిరువళ్లూరు శ్రీ వీరరాఘవస్వామి సన్నిధానమునకు తూర్పు

లంకయ్యాగారివీధికి ఉత్తరదిక్కున

రాజమహేంద్రం తెలగాల వంశ జనకులగోత్రోద్భవుండైన

బుస్సా-గురువప్పనాయునివారివలన స్థాపింపబడిన

శ్రీహరిమందిరంబుననుండు పైవారి జ్యేష్టపుత్రుండును

శ్రీమాన్ తిరుమల కుమార తోళప్ప తాతాచార్యులవారి

తిరువడి సంబంధుండును

మాంబళం శ్రీమాన్, వెంకటవరదయ్యాస్వాములవారి

శిష్యుండనునగు,

బుస్సా - రాఘవదాసుచే

శ్రీ వీరరాఘవుని ప్రేరణగలిగి రచియించి

పండితులచే సరిచూడబడి

తిరువళ్లూరు పావలమేడుగ్రామం శ్రీనివాసపిళ్లేవారి ధనసహాయముచే

చెన్నపట్టణము:


ఆర్. కె. రాజు అండ్ కంపెనీవారి

శ్రీ వేణుగాన ముద్రాక్షరశాలయందు ముద్రించి ప్రకటింపబడినది.

1912-సం॥ ఫిబ్రవరి నెల [illegible] తేది.



కిమ్మత్ 4 అణాలు.



శ్రీరామజయం.





శ్రీ రాఘవనామసంకీర్తనలు.

శ్రీమాన్, మాంబళం-వేంకట వరదయ్య స్వాముల స్తోత్రము.

1.— నాటరాగము-ఆదితాళము.

ప॥ వందనం వేంకటవరదం - సద్గురు - మందయాస్మితచం
ద్ర॥ అ॥ ఆనందముగ మాంబళ పురమందు వెలసిన - సుందరమూర్తి
మీ పాదారవిందములకు॥ వం॥ చర॥ ఆదినారాయణ దాస సుపు
త్రుఁడ-వని యెసగ పాత్రుఁడ-వాధించజగన్నాథుడు మీ-దివ్యరూపము
దాల్చి - బోధించిమీదారిగా - భజించమన్నాడువచ్చి॥ వంద॥ తుం
బురునారదమౌనుల-పాదధూళికి నేసమమా భక్తప్రదాపం - యంత్రో
గుహాలోచన-నా వెంబడనుండి - గంభీరుడైనడింభ సంరక్షకునిజూపిం
చనంద॥ వంద॥ నాలోనిన్ను గంటిని సద్గురు-మీలో యొక్క-టివింటిని-
మీనామాస్మరణమున బెట్టి-పూజించుచున్న యీ మాంబళ్లుకోట్ట యొకదా
నిబూటించిమమ్ము॥ వంద॥ ముజ్జగముము క్తిజీవనా-తజ్జంతజ్జం సజ్జన
సంకీర్తిపావనా-లజ్జనా నాముందు రాసుగ జగట్టి భజించెద-ఎచ్చోటి
కోయుని లచినా నుచ్చటన్ను నిన్ను మరువ॥ వంద॥ తిమ్మప్పప్రియశి
ష్యం-సుదర్శనహృదయం-శ్రీ రాఘవదాసహృద్భాష్యం-నమ్మిగొలచితే-
నన్ను రాజిద్వారమునముంచి- వేడుకజూడ-మనసెట్లుదోచినదో॥ వం॥

2.—రాగము-జంఝూటి-ఆదితాళము.

ప॥ వెంకట-వరదస్వామి-వేగరామి॥ అ-ప॥ వేగరావె నాయ-
వెంటనుండుమీ-నీవెంటనున్నా-నన్ను - మీరాభ యిడుమీ॥ వెంక॥
చర॥ సంకటంబులు-మాన్పమని-నా కెనాడైన- వేసుకుండగా-ఇంకా
నీదయరానిదేమో-అంగజజనక-శుభాంగ॥ వెంక॥ జగద్గురువగునా
వయ్యా-జగదభివంద్య-సుశీల-ఏమార్గము తెలియనివానికి-యీమా
ర్గము-జూపినతండ్రి॥ వెంక॥ మాంబళపురవిహారా-నిత్యముగళసిద్ధ
హాధారా-అంబలముగయున్న-సన్నాదుకోరా-ధీరాతిధీరా॥ వెంక॥
వరరాఘవ - రామానుజ-దాసహృదయా - సంద- దేవా - ఘనలోక
ప్రసిద్ధకీర్తి-నదాసాధీశా-సత్సమాజా॥ వేంకట॥

3.—రాగము-కాంభోజి-ఆదితాళము.

ప॥ గురునిపదములు-పూజించి-సద్గురునిగంటిని- వేంకటవర
దునిగంటిని॥ అ-ప॥ పురాకృత-కర్మము-లీ-పుట్టిలోవాలిగే-పర
మ-పురుషుని-కాళ్లకు-మ్రొక్కగనే॥ గురు ॥ చర ॥ అనుదినమునమ
నారి-చరిత్రముమదిలో-మననమున - నిలచెను-అతనుపదేశము-ఘనుడ
డు-గంభీరుడు-కనులపడగనే - జన్మసఫలమాయె-జన్మించినందుకు ॥
గురు॥ హరిదాసప్రియ-కుమారుడు-ధీరుడు-శ్రీహరినెంగనే - యున్నా
డు-విహారుడు-వరకవివేంకటవరదదాసుడు-హరికీర్తనల ప్యాసుడు- మహా
నవిహారుడు॥ గురు॥ తుంబురు-నారదునివలె-తిరుగు-యంభోరుహా
లోచనుడు-మహానుడు-తంబురతాళము - గజ్జలుగట్టుకొని - తధిమి
తకిడతక-తధింగిణతోమని॥ గురు॥ వరమాంబళమున-కరుణతో నుం
కొని-శ్రీ శ్రీనివాసుని-వదలకనుండు-ధరతిరువళ్ళూరి-రాఘవదాసుని
హృత్సంకట-మణపిన-పంకజనేత్రుడు॥ గు॥

4.—రాగము-శహాన-ఆదితాళము.

ప॥ గురు మహారాజగురు-వేంకట-వరదయ్యస్వామి సద్గురు॥
చర॥ మాంబళపురమునమహిమలుజూపి - సంభవలెదిరుగుగంభీరధీ
రా॥ గురు॥ మీపదభక్తినివదలను. శ్రీధరవీర రాఘవుని-ధ్యానించు
చున్న॥ గు॥ ఆదినారాయణ దాస సుకుమారా-పదినేనెరుగగతిసే నే
యనియున్న॥ గురు॥ నారదమునివలెనటియించుచుహరి-నారాయణ

గోవిందాయనుచుండే॥ గురు॥ నీవేతల్లివితండ్రివిదైవము-నీవేగురుడ
న్ను నీవేబ్రహ్మము॥ గురు॥ అన్నదానంబులు ఆటపాట-మృదంగ వా
ద్యంబులతో వెన్నునిభజించే॥ గురు॥ ఎంతకాలము యీయాశ్రమలను-
నేస్తులసహితుడను నిశ్చింతునిగా జేయు॥ గురు॥ అనుదినమునునీచరి
త్రముమదిలో - శ్రీనునువునినిల్పేటుదారిజూపిన॥ గురు॥ రాఘవదాస
స్వాత్మ-మల హృత్కీవపా- వేగమేరావేనియోగిరూపా॥ గురు॥

5.— రాగము-ఆనందభైరవి-చాపుతాళము.

ప॥ వేంకటవరదయ్య స్వామి-నా సంకటములు బాపవేమి॥
అ॥ శంకరాద్రిపతిని సదాస్మరించుచు కింకరులకు హరికీర్తన బోధించే
నే॥ చర॥ మురాంబళవాసనీమహిమ బ్రహ్మాదులైన వర్ణింపవశమా-
తుంబురులోలుమిమీరూపబైవచ్చిహరిమందిరంబున - మంత్రోపదే
శము జేసే॥ వేంక॥ మంత్రోపదేశము జేసి నాయంతరంగమందుగల
సి-తంత్రవాసులబట్టితెగగోసె-సుదంత్రముమీరు సంపూర్తిగయుం
డగ॥ వేంక॥ సన్నేతీరునజేసినాను మీపాదాబ్జములేనన్నునాను-ప
న్నుట్లుగ దీఘోరనష్టలను-సున్న జేయుమిప్రసన్నులైయుండు॥ వేం॥

6 — రాగము-శంకరాభరణము-ఆదితాళము.

ప॥ ఆచార్యతిరువడిగళుశరణం॥ అ - ప॥ నీచరణములునే
పూజితమునున్నాడి - నాయాశమాన్ని అటుప్రీతిజూపుమి॥ ఆ॥ జగమున
బున్నాంచి సగనేజనే-తిరుగ- అగుపడినా కనులకు మార్గముజూపుమి॥
ఆచా॥ శ్రీభూతపురీశనాగతివినుపించ - నీవెధాతవునిత్యానందవినో
దా॥ ఆచార్య॥ భూసురాదులనుపొందుగవేలి - అనూనకులమున
అవతరించిన స్వామి॥ ఆచార్య॥ దుర్గుణములెంచిదూరానుంచె-సద్గు
ణాధనుడా మెనరిపాలాదు॥ ఆచార్య॥ అందముగనివేరందముపొం
దుయుమోనదన నామందముగోరదే॥ ఆచా॥ తిరుమంత్రములెల్లజగ
ముల్లజల్లిన - త్రిదండకాషాయాంబరధారి॥ ఆచా॥ శ్రీపెరుంబూ
దూరువాసా-శ్రీరాఘవదాసప్రసన్న ఆవేష॥ ఆచార్య॥

7.— రాగము-పున్నాగవరాళి-ఆటతాళము.

ప॥ మోక్షరామానుజజీవనం-నిత్యముమాకు యతిపతులకు దే

పావనం॥ అ-ప॥ భూతపిశాచులమదములణచిన-సూత్రావతారుని జూచినస్వామురండి॥ యె॥ చర॥ ఆసూరికులవంశుడే అసురం-ఆశ్రిత జనబంధుడైనదేజీవాతురం-భూసురాదులపాశములెల్ల తెగగోసె- శ్రీ భాష్యకారులని ప్రభలియున్నారట॥ యె॥ వేదాంతమూర్తులకు వేద ము పరతత్త్వములేనివారికిభేదము - నాధనాధాంతుడై నారాయణా సుదంత్రుడై - వేదాంతగ్రంథుడై వెలసియున్నారట॥ యె॥ భక్తజను లకుభద్రుడు-వ్యక్తులకువారువుపద్రుడు - భక్తధీనుడై ముక్తికిపాత్రుడ డై-భక్తోపకారుడై బయలియున్నారట॥ యె॥ రాఘవదాసులురమ్యు డు - రాగద్వేషాదులకుకామ్యుడు - భోగభోగ్యుడు యోగసంరక్షకు డు-నాగావతారుడై నటించుచున్నారట॥ యె॥

8.—దేవగాంధారిరాగము-ఆదితాళము.

ప॥ యెతిరాజా యెతిరాజా-యెతికులాంభోనిధే॥ అ-ప॥ సద్గ తినివేపతినీవేమతిదయతోకడ తేర్చవే॥ యె॥ చర॥ పతితపావనుడని పదభక్తిగోరితి-సతతమునీసేవనుమది జేరితి - స్మృతిబొందనీమార్గము ననేమారితి-యతివరాదిపనన్నేటుయేమారితి॥ యె॥ సమయములు టురా అన్యదాకోర-విమలమానీనామవిణులలర-తమతమ అక్క దీరుటకొఅకుర-కుమతులునినుగోల్చిగోల్వలేరు॥ యె॥ ఆనందనా నందం-నీస్తోత్రకారణంబ్రహ్మానందం- తన్మయంపురమయంమరచి నే సర్వం-సత్యానందంజ్ఞానదేశికానందం॥ యె॥ మూర్తిప్రదాపుడన్న కీర్తివంతుడవు-ఆర్తికివరదుడవుపార్థిఘానీవు-యీధాత్రిలోనీకన్న నే రెవ్వరున్నారు-వార్తీరాఘవదాసహృద్పూర్తి॥ యె॥

9.—ముఖారి రాగము-త్రిస్ర-ఏకతాళము.

ప॥ యెతిరాజా నన్ను బ్రోవపంతమా-నిన్నెదిరించి యముగ నాసాంతమా॥ అ-ప॥ యతికులాధిపనన్నే గతిజేసేవో-పతినీవనినమ్మి తినమ్మతియుంచి రక్షించు॥ యె॥ చర॥ కాపురములునమ్మలేను ఒకని దాపుజేరి బ్రతుకబోను-గోపురమెక్కి-మంత్రము నెదజల్లిందినిజస్వా మి-చూపురనీ మోము సొంపుమీరగ నేడు॥ యె॥ పుట్టక పుట్టినిల్లి డువిలో-పుట్టరాని దారిజూపు సులభములో-కొట్టిన తిట్టిన దిక్కు—

నీవే-పట్టిన పట్టుతో పదవికిజేర్చవే॥ యె॥ భూతపురమందుబుట్టి-భూతపిశాసుల మదమెల్లగొట్టి-చేతనుకోట్లను చేబట్టి-బ్రోచెటి ధాతననుచు-పాదములకునే శరణంటి॥ యె॥ కాషాయవేషముతో ధారా-మది కలుషములెల్ల బాపరా - శేషావతారాసదానీసేవ కోనారా-దోషములెంచక శ్రీభాష్యకారా॥ యె॥ క్షుద్రదేవతలునే నొల్ల-సూద్రులచెంత నే జేరబిల్వ-వుపద్రవములేనియా భద్రపదవికి-నొవుపద్రవములేక భద్రపరచుకో॥ యె॥ శ్రీపెరుంబూథూరి వాసా-ధారుణి రాఘవదాస హృదయేశా - వరంబిచ్చిబ్రోవరా ఆసూరికులవంశా - నీ చరణాంబుజములకే శరణుజొచ్చియున్నారా॥ యె॥

10.—యదుకులకాంభోది రాగము.-చాపుతాళము.

ప॥ యెతిరాజుని కనుల జూచినవారు-పరసతిని బొంద బోరు॥ అ-ప॥ సతిసుతులపై యుండు-ప్రేమను రోసితే సద్గతినిజూపును-ఆయతినిబాసియుంటె॥ యె॥ చర॥ మోహపాశమున తగులుకొనినీవు-హింసలుపడేదేలనే దేహమెప్పటికుంటేను-సతముకాదు సాదుస్నేహముశాయవే సద్భక్తితో॥ యె॥ కాషాయధారుడు కౌస్తుభహారుడు-నిష్కళంకధీరుడు శేషావతారుని-భూషించి భాషించితే-ద్వేషములేకజేసుసంతోషచిత్తమై॥ యె॥ దుష్టారాధనలుసేయక యెప్పుడున్న-నాయిష్టాయనుచుండవే - కష్టనిష్టములొచ్చినయిష్టనీవేగతియని-సాష్టాంగదండమర్పణజేయుమిమనసా॥ యె॥ పంతంబునవచ్చి భవభయముబాపి-అంతరంగభక్తినిచ్చునే సంతతము రాఘవదాసుడు - సేవించే కంతుని గనవేనిశ్చింతతోనీవు॥ యె॥

11.—మోహనరాగము.-ఆదితాళము.

ప॥ యెతిరాజా-యెతిచంద్రా-శ్రీభాష్యకారా॥ అ-ప॥ పతితులనెల్లను పాలనజేసి-యతులితసాంబ్రాజ్య ఆనందమొందజేయు॥ యె॥ చర॥ ఆసూరికులసోముని ఆశ్రయించియుంటె-ఆశపాశముద్రోలి ఐశ్వర్యమిచ్చును॥ యె॥ శేషావతారుని సేవజేయుచునుంటె-కాషాయధారుడై కష్టములనుదీర్చు॥ యె॥ త్రిదండచేతబట్టి తిరుమంత్రంబెల్లను-భువినిండజల్లిన బుధజనవనోద్ధారుడు॥ యె॥ శ్రీభూతపుర

మందుద్భవించి-భక్తకోట్ల నెల్లయేలు ఘాతనైయున్నా॥ మో॥ రా
ఘువదాస ప్రసన్న వీరుసుధీరుడు - రాగాదిఖండనుడు రామానుజా
చార్యుడు॥ మో॥

12.—పూరికల్యాణిరాగము-ఆదితాళము.

ప॥ ఆచార్యఆచార్య- రామానుజాచార్య॥ అ-ప॥ [illegible]
ములు నెరనమ్మితి-నా-చరణములు [illegible] గఘాచార్య-[illegible]
నిబట్టిగోయరా-ఆసూరి కులాంబుధిసోమా॥ ఆచా॥ [illegible]
నిత్యముమాకు- వేదవేద్యసర్వ వేదానుసారా- [illegible] నాథుడు [illegible]
[illegible] చకుంటే-యీధరలో వేరెవరున్నారు॥ ఆచా॥ సకలము [illegible]
ములో- యోనకలేశ్వరా ఒకదారిజూపరా-అకిలంక [illegible]
[illegible] ములన్నియు-యెరిగియుండవరాకా॥ ఆచా॥ భూతపురి [illegible]
చగనే-భూతపిశాచుల మదములెల్లణగ-యమధూతలు [illegible]
గాచుకొనియున్నారు-యతివరాధిపనన్నటు జేస్తావో॥ ఆచా॥ [illegible]
లధరకాషాయ వేష-భూమండలమున భాసించరాదా- [illegible]
[illegible] నిదూరానుండక - దండము భాష్యకారా॥ ఆచా॥ [illegible]
రాఘవదాస-హృద్వ్యపనీసరిజగమున లేరు- నాకరము [illegible]
లకుమ్రొక్క-శ్రీపెరుంబూధూరిని నిలయా॥ ఆచా॥

13.—మోహనరాగము-ఆదితాళము.

ప॥ రామానుజ రామానుజ-రామానుజయతి॥ అ-ప॥ [illegible]
రామచిత్తుని యేలురా॥ రామా॥ సామరుడనినన్ను [illegible]
క-వేమరు వేడెద నామొఱలనువిను॥ రామా॥ [illegible]
యక- యిమ్మతినిన్ను బాసినోమునోచున్న ని॥ రామా॥ [illegible]
నియమాచారత్వము-సిష్టాచారముగా జపియించుచుండగ॥ [illegible]
భక్తులకెల్లనుముక్తినాథుడని - శక్తికొలదినిన్నే [illegible]॥
రామా॥ శ్రీపెరుంబూధూరి చిత్తచోరాసి-పేరునమించిన [illegible]
బోధివరా॥ రామా॥ రాఘవదాస సంపూజితమహాప్రభో-నా [illegible]
తారా నన్నేలరారావిభో॥ రామా॥

14.— నాటరాగము-అటతాళము.

జయజయశ్రీకృష్ణ - జయబాలజయకృష్ణ-జయ [illegible] కృష్ణ [illegible]

కృష్ణ-జయముకుందకృష్ణా॥ జయజయ॥ జయనంద దేవకీకృష్ణా - జయబృందావనకృష్ణ - జయమందరధరకృష్ణా - జయచందనకృష్ణా॥ జయజయ॥ రాధారుక్మిణీనాథా - రాధాశ్రీజగన్నాథా-పాదాసుర [illegible]-పరమపదవినాథా॥ జయజయ॥ యాదవకులచంద్రా-సాధుజనోపేంద్రా - మాధవగోవిందయింద్ర - నుతగిరీశసాంద్రా॥ జయజయ॥ జయరామ శ్రీరామరామ - జయశ్యామళవర్ణ రామా-జయరామ శ్రీపరంధామా-జయసార్వభౌమా॥ జయజయ॥ జయదశరథపుత్రా-జయసూర్యచంద్రనేత్ర - జయసీతామిత్రపాత్ర-జయసద్గురుచరిత్రా॥ జయ॥ తిరువళ్ళూరిపురనిలయ-శ్రీమురారేమరుప-[illegible]శౌరే-జయజయ శ్రీహరే॥ జయ॥ రాఘవదాసానందా-రఘువంశారఘునందా-భృగువంద్యాగోవిందా-మునిజనబృందా॥ జయ॥

15.—మధ్యమావతి-రాగము-చాపుతాళము.

ప॥ జయజయకృష్ణమురారే-శౌరేజయ శ్రీహరికృష్ణా॥ అ-ప॥ జయనంద దేవకీరుక్మిణీశకృష్ణ-జయకృష్ణకృష్ణానంద శ్రీకృష్ణా॥ జయ॥ చర॥ జయబృందావనలోలా-జయశృంగావనమాలా-జయకుందరదనపాలా-జయగోపబాలా॥ జయ॥ జయరాధాసత్యనాథా-జయభక్తవినోదా-జయసాధుజనపాదా-జయజగన్నాథా॥ జయ॥ జయగోమండలసంచారా-జయపాండుమందారా-జయమండలోద్ధారా-బ్రహ్మాండధారా॥ జయ॥ జయరంగరంగరంగ-జయరఘుపుంగరంగ-జయపంగనెన్నధోంగా-కౌరవకుంగా॥ జయ॥ జయతిరువళ్ళూరివాసా-జయనాథంద్రితపోషా-జయహరిభజనవాసా-రాఘవోల్లాసా॥ జ॥

16.—భ్యాగ్-ఏకతాళము.

ప॥ హేసీతాపతి- హేసీతాపతి-శ్రీరామరామరామ-రామ నిసపిపినుమా॥ హేసీతా॥ హేరాక్షసాంతకా- హేరాక్షసాంతకా-శ్రీరక్షరక్షరక్షమాం - పాహిబిక్షుమివ్వారా॥ హేసీ॥ హేసార్వభౌమా- హేసార్వభౌమా - హేసర్వలోకశరణ్య - పూర్వకృత్యమేమి-[illegible]॥ హేసీ॥ హేజగత్కారా- హేజగత్కారా-జగదేకభోగనాగరీక-లోకమాన్యధరా॥ హేసీ॥ హేరాధాకృష్ణా- హేరాధాకృష్ణా-దయ

కాంచినగరమందుండే పతిసంచితశర్మను బ్రోచుచు- నాంచేతో రాఘవ నామునతో మెంచిసౌఖ్యము జెందుచుండవె॥ వర॥

20.—కమాసు-రాగము.-ఏక తాళము.

పన్నగశయనా- మాం- పాహి పద్మనాభా-సన్నిధనైనబ్రోవ రన్న రారా చెన్నమాట్రిరా-యెన్నో జన్మాలాయెరా-జన్మాలాయెరా - లాయె రా-లాయెరా॥ పన్న॥ దేవకీగర్భమందవతరించి-దుష్టకంసుని ద్రుంచిన దే[illegible]- సేవాని వానిని బ్రోరా వా-డే.-భూవరా బాధమాన్ప [illegible]మాన్పరా-మాన్పరా-మాన్పరా॥ పన్న॥ వాసవ నుతా నిన్ను - నేనారి వేడలేను - దాసజనమందారా-దశావతారా-ఆశ తోనున్నారా- యీశా మోసబుచ్చకు-మోసబుచ్చకు-బుచ్చకు-బుచ్చ కు-బుచ్చకు॥ పన్న॥ నీసన్నిధినే గాచియున్న వాడ-నన్నగడుపాలు శాయ క-అన్నియునీవై నావురా - మన్నింపరా మాసైయున్నారా - చిన్న యామనవిగైకోరా-గైకోరా-గైకోరా-గైకోరా॥ పన్న॥ చెన్నపురిటి టేరినిలయా- సుప్రసన్నా ప్రసన్నమైరా-నిన్నే గొల్వనైతిరా- యెన్నా ళ్లాయెరా నాలోగంటెరా-పన్నగరాఘవు నేలినరాఘవు నేలిన॥ యేలిన- యేలిన-యేలిన॥ పన్న॥

21.—శ్రీరాగము-ఆదితాళము.

ప॥ గరుడవాహనయిటు రారా-ఓంహరిహరిహరి॥ అ-ప॥ మరుపకమటుమాయ-దాటించుచు రారా॥ గరు॥ గిర గిర గిర గిరయని ఆడుచు బాడుచు-యిూబిరాననినుకూడి వేడుచున్నాను॥ గరు॥ చాలా వే డ్కతో నున్నావు-సశ్చలమతిలోనివె వెలిగియున్నావు- చలచలచలయ నిచలమేల జేసేవు-చంచలనివాసా-కలుషముల్ దీర్పుమి॥ గరు॥ బిరాం దేహి యేహి మాంపాహి-ఇక్ష్వాకుతిలకంరఘురాం వైదేహిసోహంయేహి- తుంతుంత్తుంత్తుం-క్షీరాబ్ధిశయనం-రంరంరంరం అంబుజలోచనం॥ గరు॥ ఓంఅచ్యుతానంతగోవిందా-ఆపద్బాంధవా ఆద్యంతకులముకుందా- హంహంహంహరవిందారపాదం-నంనంనంనరహృదయారవిందం॥ గరు॥ విపులలోచనవిశ్వేశా-వీరరాఘవయివుడేవన్నేలుశ్రీలక్ష్మీశా-గువుగువు గువుయనియిబ్బంది బెట్టకురా-తువుతువుతువుతూచుంటెవిడరా॥ గరు॥

రాఘవరామానుజరూపా - మోగదీశాభోగిశయనాభక్తప్రదాపా-పగదనిదగయునికన్నులుమెఱయ-నిగనిగయునిదరిశనమివ్వరా॥ గరు॥

22.— నాదనామక్రియ-ఆదితాళము.

ప॥ లక్ష్మీశగోవిందా-నారాయణా॥ అ-ప॥ రక్ష మాం రక్ష రక్ష నారాయణా॥ లక్ష్మీ॥ చర॥ పిచ్చివానికిదిక్కెవ్వరు నారాయణా-యీ పిచ్చికి తభక్తినివ్వరా నారాయణా॥ లక్ష్మీ॥ నీవు దాచుకుంటె దాచుకోమి నారాయణా-నీనామమెక్కడ దాచుకొనును నారా[illegible]॥ చర॥ కనకవల్లి పక్షపుడని మొరికిత్తి నారాయణా-పక్షివాహన మెక్కరారా [illegible]యణా॥ లక్ష్మీ॥ నీభజననేమారను నారాయణా-నిజముగనమ్మియుంటి నారాయణా॥ లక్ష్మీ॥ బిలువగావినలేదా నారాయణా-బిలుకనుముద్దుగరా నారాయణా॥ లక్ష్మీ॥ రాఘవరామానుజా నారాయణా-భోగిరాజశయనా నారాయణా॥ లక్ష్మీ॥

23.— ధన్యాసిరాగము-ఆదితాళము.

ప॥ కృష్ణునికృపగల్గినవారు - సత్కీర్తిపొందుతురే ఓమనసా॥ అ-ప॥ కష్టముమిక్కిలి యనుభవించినగాని - కలలైనముకునక ఓమనసా॥ కృష్ణ॥ చర॥ గొల్లభామల నిండ్లలోదూరెడి-గోపికా రమణుడెవ్వడు-యెల్లపరములు కొదువలేకను - గొలిచె గోపాలుడెవ్వడు॥ కృష్ణ॥ యాచకులనుబట్టి ఆదరించెను-యశోదతనయుడేవీడు-నీచబుద్ధులు మాన్పియమునిపోగొట్టెడి-యమళార్జున భంజనుడేవీడు॥ కృష్ణ॥ గోపికాస్త్రీల చీరలుదాచి - పొన్నమా నెక్కినవాడేవీడు-సభలో ద్రౌపతి మానముగాచిన సత్యసంకల్పుడెవీడు॥ కృష్ణ॥ సూర్యచంద్రబింబము వలెముఖ-కాంతిగల్గిన వాడేవీడు-దూరుదలచిన శకుని-కూలజేసిన వాడేవీడు॥ కృష్ణ॥ తిరువళ్ళూరిహరిభజన కూటమున-తిరువారాధను జేసెను-ధీరుడైన రాఘవరామానుజ-తండ్రిహృదయుడే వీడు॥ కృష్ణ॥

24.— భ్యాగ్-రాగము-రూపకము.

ప॥ భక్తవత్సలా-యిటురారా॥ అ-ప॥ మీభక్తుడనైతే-వచ్చిటుపోరా॥ భక్త॥ చ॥ ఆదిదేవుడ నిన్నే మదిలోన పూజించి-మీాది

ష్ట సభమున వాదించనైతిని॥ భక్త॥ గతినీవేపతినీవే సతి జేయకరా -
నాథో పతితపావన నేవేళమదియుంచి బ్రోవరా॥ భక్త॥ సకలలోకపూ
జితా-సాధుసజ్జన పోషితా-సంసారవేష్టలో సంకటపడకముందు॥ భక్త॥
నరకాత్మశరణ్యా నెరనమ్మితిగణ్యా - అరమరసేయుట పుణ్యాంతరమా
లావణ్యా॥ భక్త॥ తిన్ననూరివాసా ననుగన్నతల్లిశా - ధీనుడరాఘవ
దాస హృదయేశా॥ భక్త॥

25.—బ్యాగ్-ఆదితాళము.

ప॥ రామచంద్ర-రఘురాజీనాత్మ॥ అ-ప॥ రాజాదశరథ-మహా
రాజబాలా॥ రామ॥ చర॥ రాజానినునమ్మిపాదములబడియుంటె-రా
జానీమతిలో నుంచకయున్నావె-రాజాకౌసల్యాతనయా - రాజానన్ను
బ్రోవరాజానాముందురా॥ రామ॥ రాజానేనుపు యేమికర్మము జేసి
రాజా ఈనిలలోబుట్టనైతిని-రాజారావణాగర్వసంహారా-రాజానీముద్దు
రాజామోముజూపరా॥ రామ॥ రాజానీసద్ద యెంతని మొఱబెట్టుదు-రా
జానీకింతపెద్దతనమా-రాజానీలమేఘశ్యామా-రాజానావద్ద రాజామున
వియున్నదిరా॥ రామ॥ రాజానిన్నుజూడ యెన్నిదినములుగా - రాజా
మొహరుజూచుచునుండి-రాజాయెతివరరాజవరదా-రాజా యిది వరలు
రాజా రాకున్నావు॥ రామ॥ రాజాముక్తినివ్వనాపైన్యక్తమేలరా-రాజా
నీపాదపూజభక్తునుగాదా-రాజానిజభక్తసన్నుతారమణా-రాజా నీము
క్తిరాజామార్గముజూపరా॥ రామ॥ రాజానాదు కోర్కెలీడేర్చమని-
రాజానీతోవిన్నవించలేదా-రాజాసాధుసంసేవితాచరణా-రాజానామ
దికోర్కెలీడేర్చరారా॥ రామ॥ రాజాసుఖదుఃఖలనుభవించుటనుండదు-
రాజానీముఖముజూపిపోరా-రాజాసకలలోకపూజితా - రాజానీముద్దు
బాలరాఘవచరణాగత॥ రామ॥

26.—ముఖారి రాగము-చాపుతాళము.

ప॥ యెక్కడబోతివిరా-శ్రీవీరరాఘవా॥ అ-ప॥ ఇక్కడజన్మించి-యిడుములలోబెట్టి॥ యెక్క॥ చర॥ వెదకివెదకినన్ను వెతబొంది నే
నుంటి-మతిలోయుంచక నేమదిమరచియున్నావో॥ యెక్క॥ దిగలేక
నీభక్తిలో-దిగనైతిధీనుడా-దిమ్మరివాలెనుంటి-ధీరముంచరాదా॥ యె॥

రఘుపుంగవాయా-నినురమ్మనిబిలచితే-పంకజాక్షి సీతో - పోవద్దనిచె ప్పెనా॥ యొక్క॥ ద్రవ్యమివ్వమని-స్వామినిన్నడుగలేదు- దర్శనమడిగి తే-దాచితిరిగదవా॥ యొక్క॥ నిన్నుజూడవలెనని-నీయాజ్ఞలోనిలచి- నీలమేఘవర్ణా-నినుదలచుచుంటి॥ యొక్క॥ వీక్షారణ్యనివాసారాక్ష సకులనాశా-బాలురాఘవుడువలుమారువేడితే॥ యొక్క॥

27.— నాదనామక్రియ-ఏకతాళము.

ప॥ రామాయా-రఘురామాయా॥ అ-ప॥ నీనామమంత్రము- భాగ్యాయా॥ చర॥ వాసాయాపరవాసాయా-వాదులన్నియుపదవ్యా యా॥ రామా॥ కాలాయాపరకాలాయా - కాలములన్నియుకలిమా యా॥ రామా॥ వీరాయారణవీరాయా - వీరులన్నియుహారణాయా॥ రామా॥ నాథాయాలక్ష్మినాథాయా-లక్షణములన్నియుమోక్షాంగా॥ రామా॥ పూర్ణాయాపరిపూర్ణాయా-వర్ణములన్నియు మేనియా యా॥ రామా॥ మాలాయావనమాలాయా- బాలురాఘవపుచ్చాటా యా॥ రామా॥

28.— శ్రీరాగము-చాపుతాళము.

ప॥ నీపాదపద్మములు-యేవిధముననైన గనుగొందునో-రాఘ వా రామయ్యారామా॥ అ-ప॥ వేదసురమునినాథప్రఖ్యాదా-బేధమెం చక-పాదానన్నుబ్రోవు॥ నీపా॥ చర॥ సుందరమైననీబృందావనములో న-యెన్నడుసంచరింతునో-నందదేవకీమందహాసకా - యిందునిలచినా చింతదీర్చరా॥ నీపా॥ మృదువైననీకథలు-మతిలోనే - సదామెదలుచు నుంటునో-మాధవాకృష్ణామాదుసగాయా - మతినినిల్పినీపదకుజేర్చ రా॥ నీపా॥ భక్తులతోనేగజ్జలుగట్టి-భజనజేసుతునుంటునో-భక్తవాసు దాముక్తిధారుడా-వ్యక్తమేరావద్భక్తినీరా॥ నీపా॥ శేషునిపైనిద్రజేయు చుండగా-నీసేవకుడైకాల్లుపట్టుదునో-శేషాచలశేషశయనా-వేషమివ్వ రాఘోషభంగా॥ నీపా॥ యాశతోనిన్నుయాశించి- నీపాశకుడైయుం టునో-దశరథపుత్రాదాసనేత్రా-రాఘవమిత్రాపూజపాత్రా॥ నీపా॥

29.— శంకరాభరణము-చాపుతాళము.

ప॥ పాలించరారా-శ్రీబాలకృష్ణా॥ అ-ప॥ పాలించవదేమిపన్ను

గేంద్రశయనా-చంచలనిభలోర్వకపాలబడితివేగ॥ పాలి॥ చర॥ వాదు లేలరామాధవకృష్ణా-వేదనబడజాలక వెక్కియేడ్వగా- దలచివేదనబడ మాన్పినవేదవేద్యుడునీవె॥ పాలి॥ కనులుండగరారాకనకాంగిరమణా-కడుమాయలలోదూరికడుపాపికర్ముడై - మడుగులోజిక్కినమదగజము వాలైతి॥ పాలి॥ వచ్చిమాట్లాడరా యీవసుధలోన-నీవిచ్చిన విద్యలో కొంచకములుశాయనైతి-వాచకతప్పులువచ్చిదిద్దించుటకు॥ పాలి॥ యీ జన్మమేజాలుయీజగతిలో-జన్మజన్మాదులకర్మమువదల- నిర్మలచిత్తుడై నినుభజించనైతి॥ పాలి॥ కరుణతోరారాగరుడగమన-చరణములునమ్మి నరాఘవదాసుని-బాధనివారణముజేయు-నీలవర్ణశుభాంగా॥ పా॥

30.—హిందుస్థానికాపి-చాపుతాళము.

ప॥ యింతతామసమా - వీరరాఘవదేవా॥ అ-ప॥ కంతుజనక నాతోపంతమా-వంతమా వంతమా॥ యింత॥ చర॥ చిన్ననాటనుండి చేరిభజించగ - అన్నిదము శాయుట - ధర్మమాధర్మమా ధర్మమా॥ యింత॥ పతితపావనుడని పాదసేవకుడైతి-గతినన్నుబ్రోచుట అరుదా-అరుదా అరుదా॥ యింత॥ తల్లితండ్రినీవని దాసచిత్తుడనైతి-తొల్లినే జేసినకర్మమో-కర్మమో కర్మమో॥ యింత॥ కోమలాంగుడవని కోరి వచ్చితిని-కోపగించుట నాపై శౌర్యమా-శౌర్యమా శౌర్యమా॥ యింత॥ భక్తులతోగూడి భజనజేయుచునున్నా - భక్తిగలుగుటకు - భాగ్యమా-భాగ్యమా భాగ్యమా॥ యింత॥ తిరువెవ్వళూరిలో దీనరక్షకుడైతివి-ధీరురాఘవుని బ్రోవు రాఘవా రాఘవా రాఘవా॥ యింత॥

31.—గంటారాగము-ఆదితాళము.

ప॥ పక్షివాహననన్ను - పాలించినావుకృష్ణా॥ అ-ప॥ పక్షము తోనన్నేలుకో - పరంధామాకృష్ణా॥ పక్షి॥ చర॥ పాశములన్నియు బడగొట్టిశ్రీకృష్ణా - భాషింపరావయ్యా భానుతేజాకృష్ణా॥పక్షి॥ యిక నిన్నువిడువను యిడుములుమాన్పుకృష్ణా - ఇబ్బందిబడజాలాయి మ్మహిలోకృష్ణా ॥ పక్షి ॥ బాలురతోగూడి ఆవులుమేపినట్లు - బాలునితోగూడి ఆట్లాడిపోరాకృష్ణా॥ పక్షి॥ యేలనీకీజాలమునన్నేలేటి వాడవైకృష్ణా - యెదురుగరావయ్యా నారదగేయకృష్ణా॥పక్షి॥ నీలమే

ఘుశ్యామానీ వెందు బోతివికృష్ణా - నీమముదప్పక యెన్నాళ్లుందునేను కృష్ణా॥ పక్షి॥ రాఘవదాసుడు మీరాజ్యములోకృష్ణా - భాగవతులతో భజించుచున్నాడుకృష్ణా॥ పక్షి॥

32.—హిందుస్థానిబ్యాగ్-ఏకతాళము.

ప॥ రాఘువనీపాదభజన - మరువమరువ మరువమరువ ॥ రా॥ చర॥ పాములపై పవ్వళించిన - రామానీమహిమ గన-తరమాతరమా తరమాతరమా॥ రా॥ శాలివహోత్రఫలితామిత్రా - పాలించరా జలజనేత్ర-వలదావలదా వలదావలదా॥ రా॥ ఆశతో నిన్నాశ్రయించితి - ఆశపాశములంచుచు శ్రీపతి - దాసుడుదాసుడు దాసుడుదాసుడు ॥ రాఘు॥ భక్తరక్షణనీకరుణ-రాని దేరా రక్తపోషణా - వ్యక్తమావ్యక్తమా వ్యక్తమావ్యక్తమా॥ రా॥ వీక్షారణ్యక్షేత్రరక్ష - రక్షమాం శ్రీరాఘవపక్ష-రక్షించురక్షించు రక్షించురక్షించు॥ రా॥

33.—శ్రీరాగము-చాపుతాళము.

ప॥ భక్తవత్సలాహరి రా॥ అ-ప॥ భక్తధీనుడా బాధబెట్టక భక్తికొలక్రై-బతిమాలితిము క్తిదాయక-ముందునిల్వరా మూర్తిమునిజనవంద్యకీర్తి॥ భక్త॥చర॥ యెందుకింత వాదురా-యెందుజూచిననీవు రా-యిందువదనా యెందుబోతివి-దుష్కందము లుబాపిబ్రోవుమి- నిందపాలుజాయక హేనందనందగోవిందా॥ భక్త॥ అప్పా నేనీవాడరా-తప్పా లెంచబోకురా-చెప్పతరమాగొప్పతనము-యిప్పుడేగాపాడరా- ఇప్పుడు ఎప్పుడుయికపుట్టక లేదనిజెప్ప॥ భక్త॥ మీదయకుగాచితి-మీపాదమాలను మోచితి-వాదులాడక వేంకటవరదదాసుని-మతిలో బెట్టివేడితిఆహా వవస్తువు వేడ్కతోనిచ్చిబ్రోవ॥ భ॥ తల్లిసొమ్ములడిగిరో - తనయులన్న వస్త్రములడిగిరో- మళ్లిజన్మమువద్దనిభల్లితులందరడిగిరో- వెల్లిరా రాఘువదాసునిచల్లనుగాబ్రోవను॥ భక్త॥

34.—ఆరభి-రాగము-ఆదితాళము.

ప॥ రాక్షసాంతకసీతారమణా-నన్ను-రక్షించుగర్వోపశమనా॥ అ-ప॥ దాక్షాయణీసన్నుతా-యిక నైనదయజూడు-కుక్షి బాధకోలికను -

గుణహీనులను వేడ॥ రాఘ॥ చర॥ నీకెవరుకనాథ్రమ-నీవెదిర్చ వాత్రె
ద్రోమ-గాకుంటె నేగదసిబోతునిర్ర మా-వైకుంఠవాసనీదయ శ్రీపరాక్ర
మ॥ రాఘ॥ కర్మములనుపోగొట్టు-ముగ్మముంచక చేబట్టు-ధర్మమెంచక
జో తెబెట్టుతుయిక బట్టు-నిర్మలభక్తినీవదలివాజుట్టు॥ రాఘ॥ వట్టిసిరుతో
చేరినబుగ్గ-దీనిగట్టియునినమ్మలేకుముగ్గ-గట్టిగరాఘవదాసుడిదో వాగ్గ-
అడ్డిశాయకనన్నాదరించు శ్రీరంగ॥ రాఘ॥

35.——మోహనరాగము-త్రిస్ర-ఏకతాళము.

ప॥ శరణం-శ్రీ-తిరువళ్ళూరినిలయం॥ అ-ప॥ శ్రీవీరరాఘవం-
భజేభజే॥ శర॥ శరణంతీర్ర్తశచరణం-భవభయహరణం - కీర్తిసకవల్లి
ప్రియం॥ శర॥ మంగళవిగ్రహమంజులభాష - దుత్సంగనిగ్రహకుంజర
పోష॥ శర॥ సరసీరుహదళలోచనగతినీవె - నన్నరసిబ్రోవుహనుమంత
స్తుతే॥ శర॥ శాలిహోత్రమునినందితమోక్షే - పాలించురాత్రించర
కులశిక్షే॥ శర॥ దాసాధీశారాఘవదాస-హృద్దయ [illegible] ప్ర
కాశ॥ శర॥

36.——ఆహిరిరాగము - చాపుతాళము.

ప॥ దశరథరామా - దాసులనాగాసిబెట్టకుమ్మా [illegible] ॥ అ-ప॥
నేపాశము దగులుకొనినన్ను - మోసముజేసెనని దిగులుజెందియున్న॥
దశ॥ చర॥ వట్టిమాయరాసంసార గట్టుగోయం [illegible] శాయ
వుట్టకచెయి-పుణ్యపురుషపట్టితి మీపాదపద్మములు [illegible] లకున్న
ట్టుజేయరా॥ దశరథ॥ నాళబ్రములను యీడేర్చకుంటె-అబద్ధుడైబోతు
ప్రారబ్ధకర్మములు - నన్నూరక బాధించుతున్నది ప్రోవుయుంచి- బా
రదోలితృప్తిజేయవేసకలమునకు॥ దశ॥ కల్లగాదురాకలగంటినీ-చల్లని
రూపుమెల్లన - హరిషడ్వర్గములు నన్నంటకచెయిశ్రీ-వల్లభా ఖగరా
జగమనా-పరములొసగు నిన్నుండితినయ్యా॥ దశ ॥ నాచెయివదలకురా
నారాయణా వెయిదండములురా - ఐశ్వర్యములివ్వమని నిన్నుకోర
లేదుకోశలేంద్రా వేశ్యలతో చేరనియ్యకని వేడితి భక్తిరామచంద్రా॥
దశ॥ కౌసల్యారామా-కడతేర్చికమ్మానమేలరా - శౌర్యముజూపురా
ఘవదాసు గారముగా - వేడుచుండగాసూర్యకులాబ్ధి సోమాసన్నంగ
శంభవతుతేశ్రీ॥ దశ॥

37.—దేవగాంధారిరాగము-ఆదితాళము.

ప॥ విడచేది లేదు-శ్రీవీరరాఘవ-నీపదభక్తిని॥ విడ॥ ప్రపంచములో బుద్ధినీపై బుట్టక జేస్తేను-పుడగనిదుఃఖము పుర్వృత్తి జేస్తేను॥ విడ॥ పురుషోత్తమనన్ను దూరుబెట్టితేను-దుర్విషయములలో దూరించితేను॥ విడ॥ భక్తులునిన్ను భజించవద్దంటేను-భక్తహీనుడా నీభక్తివ్వకుంటేను॥ వి॥ కత్తినెత్తిగొంతును కోయ్యవచ్చితేను-యెత్తినజన్మమైన సన్నారుగక జేస్తేను॥ విడ॥ భవరోగములుబెట్టి బాధించితేను-భావము మువ్వకనే భాషించితేను॥ విడ॥ దుర్మతిజనులు దున్మార్గుడంటేను - పురాకృత కర్మములు సంభవించితేను॥ విడ॥ అష్టయిశ్వర్యములనుష్టించితేను - యిష్టులొచ్చినిన్ను విడిపించమంటేను॥ విడ॥ రాఘవదాసుమీదాసు గాదంటేను- రామానుజుడనిపేరు తగదుతగదంటేను॥ విడ॥

38.—కాపిరాగము-చాపుతాళము.

ప॥ రాఘవా-నీ-దయజూడరామాధవా ॥ అ-ప ॥ జూడరామాధవా-నీ-వాడరా కేశవా ॥ రా ॥ చర ॥ శరణుశరణు రారా కరుణించిబ్రోవరా-ధరణిలో నిన్నువినా ధాతెవరున్నారురా॥ రాఘు॥ పతితపావననామా- గతినీవేపరంధామా-సతతమునీనామమన్నతిశాయునైతి ॥ రా ॥ కనకవల్లీనాథాకనులవడరాదా-మనమునసీవెకాదా మానకభువిమీద॥ రా॥ చిత్తజజనకచిత్తమందునన్ను - మత్తుడననుచునుంచుటమేరా॥ రా ॥ వీక్షారణ్యనివాసావీరరాఘవాశ్రీశా - యీకాలముననాపక్షమైయుండరా ॥ రా ॥ రాఘవరామానుజదాసహృత్పరితాపి- దేహమున్నగరారాయీబాధనేతాళరా॥ రా॥

39.—ఝంఝూటి-చాపుతాళము.

ప॥ నీలమేఘశ్యామా-నన్నేలురావరంధామా॥ అ-ప॥ నన్నుజూచిబ్రోవనేరమా-నిన్నేనమ్మితి హేరామా॥ నీల॥ చర॥ సామగానలోలా సమనేత్రపరిపాలా-రామనామమనుమాలానామొరాలకించుశీలా॥ నీల ॥ భూమిలోఅపవాధమా నాస్వామీనినునమ్మ-యేమిశాయదలచితి ప్రేమతల్లిహృదయసోమా॥ నీల॥ జాగుశాయకనన్నేలురా జగదభివంద్యసారా- బాగుగాభక్తివ్వరా వజ్రిముఖసంహారా॥ నీల॥

పంచబాణస్వరూపావంచపాండవప్రదాపా - కాంచనచేలనీకృపయుంచ
రా ఓపార్థిపా॥ నీల॥ మంటిబొమ్మలోవింటినీవంటిదైవములేదంటి-కంటి
పాపలోగంటి సంటినిబట్టిన కాంతుని॥ నీల॥ రాఘవదాసభూపా వేగరా
మానసదోషా-సకలజీవపోషాపహించలేనుఘోషా॥ నీల॥

40 —రాగము హిందుస్థానికాపి-ఆదితాళము.

ప॥ వీరరాఘవాబ్రోవరాదా - నేనినునెరనమ్మితిగావరాదా॥
వీర॥ చర॥ నిఖిలలోకాధారా రారా-నాయాత్మను ఆనందించిబ్రోరా॥
వీర॥ నిర్మలాత్మానీవేగతిరా - నిర్మలమనస్సుతో భజించుచున్నారా॥
వీర॥ శాలిహోత్ర హృదయారవింతాపాలించరా - యేవేళనీపైన
చింతా॥ వీర॥ నాకనులకింపుగదోచుమి-ననుగన్నతల్లి తండ్రికి మోక్ష
మివ్వుమి॥ వీర॥ బంధుమిత్రకళత్రాదులునీవె-యీ భండసంసారమున
బాధించేదిన్నునీవె॥ వీర॥ కనకవల్లికల్పవృక్షా-యీశనువుని జేర్చరా
స్వల్పమోదిక్షా॥ వీర॥ దేవామెత్తినజన్మముజాలు-యిక బొత్తిగాజన్మ
మువద్దుమేలు॥ వీర॥ గౌతమీపుత్రీకల్యాణా-కౌసల్యాపుత్రాయికనీక
రుణా॥ వీర॥ వీక్షారణ్యక్షేత్రనిలయా - వీరరాఘవాలక్ష్మీహృదయా॥
వీర॥ సర్వశయనా లేవసంకటమా-యీ అల్పునియెంచిరాకుండటనీ వం
శనూ॥ వీర॥ సంపదనిచ్చిబ్రోవరాయీశా-యింపుడైన రాఘవ దాస
నేసా॥ వీర॥

41.—ఖరహరప్రియ-చాపుతాళము.

ప॥ రాఘవా-వీర-రాఘవా॥ అ-ప॥ నామరణమువరకుముందు-
చరణమిచ్చిబ్రోవరా॥ రా॥ చర॥ కరుణాకరకరుణజూడరా-తరుణమిది
రాచరణమివ్వరా॥ రా॥ యేమికోపముయెవరేమన్నారు - భూమిలో
ముందురాకున్నావు॥ రా॥ తప్పులెంచక ఒప్పులకుప్ప-మాయప్పబ్రో
వుదెప్పరమున॥ రా॥ మునిశాలిహోత్ర ఫలితామిత్రా-చాలనమ్మితి
సద్భక్తనేత్రా॥ రా॥ పాతకుడనిమోతబెట్టకు-భూతదయాళా శోధనే
లరా॥ రా॥ ఆదిదేవుడాయనాదియుంచరా-నాదుమదిలోనిండియుండరా॥
రా॥ రాఘవరామానుజదాసహృద్యా - రారావీక్షారణ్యముద్యా॥
రాఘవా॥

42.—సురటి రాగము-ఏకతాళము.

ప॥ భక్తవత్సలదేవా-నాదేవ॥ భక్త॥ అ-ప॥ భక్తసులభుండవగా-పలుకరాదా బాగా॥ భక్త॥ చర॥ భక్తింతో మిమ్ము భజియించుచుండగా-భక్తునితో వాదా భక్తానురక్తా దేవ॥ భక్త॥ నేను జన్మములెత్తి వెతభొందనియ్యక-నేరులొచ్చి జన్మము లేదనునాటిక॥ భక్త॥ నిత్యాంనిత్యజీవనీ వేలరావుగావ-నిమిషములో నీసేవయీవలరా దేవదేవ॥ భక్త॥ శ్రీనివాసపురమున నెలకొన్న శ్రీశా- రాఘవదాసుని యేలు దాసోల్లాసా॥ భక్తవత్సలదేవా॥

43.—కల్యాణిరాగము-చాపుతాళము.

ప॥ నీవేల చెడిపొయ్యేవే-ఓమానస॥ నీ॥ అ-ప॥ నీకేవలసినవాడు-నీవాడైయుండగ॥ నీ॥ చర॥ తడవతడవకుతగుబుద్ధినిచ్చి-తారకనామము నీలోతగులుకొన్నగా॥ నీ॥ వగవారితో చేరి వంతమాడక నేనిరతగుమైనవాడునీ చెంతజేరియుండగ॥ నీ॥ కోపము నేత్రప్రకృతి కొల్లకొనుచు సమ్మతి-తోప్పనిండించెవాడు దిట్టమైయుండగా॥ నీ॥ రామస్మరణపానము రత్నము బావు-నీమముతో నుంచె ధీమంతుడౌతును॥ నీ॥ జన్మాన్సమున గక జన్మముపోగొట్టక-జన్మించినవాడు మర్మమైయుండగ॥ నీ॥ ఇచ్చె టిధాత ఎచ్చోటయుంచెను-తెచ్చిచ్చె పురాణపురుషుడుండగ॥ నీ॥ రాగద్వేషములను రానియ్యక ద్రుంచే - రాఘవదాసుకోరే మహారాజై యుండగ॥ నీవే॥

44.—కాపిరాగము-ఏకతాళము.

ప॥ రామరారా-తాళలేరా॥ అ-ప॥ భవతారకనామా-ఆత్మా మనమా॥ రా॥ చర॥ దశరథబాలా దాసానుకూలా - కౌసల్యానుత్రానందసుశీలా దాశరథే శ్రీలోలా॥ రా॥ శంఖచక్రహస్తా అకలంకచరితా-శంకనాశంకరవినుతా పంకజాక్షి అర్చితా॥ రా॥ వరతిరువట్యూరినివాస శ్రీయఃపతి-వరమిచ్చిపోయిటువచ్చి-నాపిచ్చినిదీర్చుమి॥ రా॥ ధరణిని శ్రీరాఘవదాసహృదయదేవ-కరుణజూచి బ్రోవరావా-ప్రాణభయనివారణా॥ రామ॥

౪౫.—హిందుస్థాని కాపి - చాపుతాళము.

ప॥ కన్నా [illegible] గరుడగమనవాదా॥ అ-ప॥ అనాడు కరిమొర [illegible] లేదా॥ క॥ చ॥ నాచేలరానంత నాసు దేవలోలా- నీదాస [illegible] గోపాలా॥ క॥ తొన్ని విధములుగా మొంచియున్నానుగా-సన్నే [illegible] యున్నావె శ్రీహరీ॥ క॥ ప్రహ్లాదభక్తులుభాగ్యమొసంగెనా-భక్తి గారిపిన భాగ్యవంతుడా॥ క॥ చరణములివ్వరా [illegible] సూర్యచంద్రనేత్రా॥ క॥ మాధవా [illegible] దములనుద్రుంచు మందయా [illegible]॥ క॥ గోవర్ధనగిరిధారా గోకులమందారా - నీసేవగోరియున్న రాఘవదాసుని॥ క॥

౪౬.—కాపి రాగము-రూపకము.

ప॥ తాండవకృష్ణా-పాండవసహాయాకృష్ణా॥ అ-ప॥ మండలాకుండలా పుండరీకాక్షా-సన్ను నీయండ జేర్పరాదా॥ తాండ॥ చ॥ పక్షివాహనాకృష్ణా కుక్షిలోనిలువరా-రక్షమోక్షవిక్షారణ్యనివాసా-పక్షివిక్షమిచ్చియేలరాదా॥ తాండ॥ ద్రౌపతీవుల్లాసాకృష్ణా కౌరవకులనాశా-మాలామాలానీలమేఘవర్ణా-చల్లనిజూపుజూడరాదా॥ తాండ॥ పతితపావనాకృష్ణా పన్నగాసనా-రాతినాతిగజేసిన-సీతాపతి గతి నీవెగాదా॥ తాండ॥ రారాముద్దీరాకృష్ణా వేరనియెంచకురా-పారావారావీర గంభీరా-పరిశోధించుటమేరా॥ తాండ॥ యశోదబాలాకృష్ణా రాధా రుక్మిణిలోలా-మాధవ యాదవ బాంధవకృష్ణా-బాలు రాఘవ మందహాసా॥ తాండ॥

47.—తోడిరాగము-రూపకము.

ప॥ సింహవాహన సూరసంహారా-రఘువీర రాఘవా॥ అ-ప॥ హింసలకు ఓర్వలేరా-ఇహమందుధీరా॥ సిం॥ చర॥ సిద్ధాదులు పూజించెడు-శుద్ధపరిపూరణా-శుద్ధపూజితుడైవద్ద-జేర్చుకో శ్రీధరణీ ధరుడా॥ సిం॥ పగవానివరగగొట్టి-పట్టముగట్టిన దేవా-రఘునాథా నేపగవాడా-ఒకపగజెప్పరాదా॥ సిం॥ భక్తులందరుభాగ్యమిచ్చిరా భక్తపరిపాలనా-భక్తినాకు బంగారయ్యాభవభయవిదురా॥ సిం॥ గుసగుసలాడెదు

స్త్రీలను నమ్మలేనురా-రాఘవా నీసహవాసము బొందియున్న గాసి బెట్ట బోకురా ॥ సిం ॥ వీక్షారణ్య నివాసా లక్ష్మీహృదయేశా-రక్షా శ్రీ రాఘవసికి మోక్షభిక్షమివ్వరా ॥ సింహా ॥

48.—కన్నడరాగము-చాపుతాళము.

ప॥ రాఘవా రాఘవా॥ అ-ప॥ వీరరాఘవా దేవ-వీక్షారణ్య క్షేత్రవాసా॥ రా॥ రక్షకా రక్షకా-రాక్షసకులహరణ-రక్షించుమనా చరణ॥ రా॥ నిత్యుడా నిత్యుడా-నిత్యము నిన్నునమ్మితే-బా ర్తిగా[illegible]చితివో॥ రా॥ పుణ్యుడా పుణ్యుడా-పుణ్యకీర్తనలు పాడి - పూజించుచున్నా రా॥ రా॥ చిత్తుడా చిత్తుడా-చిత్తమందునిలచి-వద్దకుబిలచుకో॥ రా॥ దేవుడా దేవుడా-సేవజేసెద సదా-దేవలోకమెక్కడ॥ రా॥ నేత్రుడా నేత్రుడా-నేత్రముండెంతిలో-పాత్రము జేయరా॥ రా॥ కారణా కారణా-కరుణారసమొసగు-శ్రీ రాఘవాభరణా॥ రాఘ॥

49.—ధన్యాసిరాగము-ఆదితాళము.

ప॥ ప్రతిదినము గురుముపదేశమున-ప్రత్యక్షముగ రారా॥ అ-ప॥ ప్రజ్ఞయుంచక ప్రభువసి యెంచి-పాడి వేడిని [illegible]దము మొ్రొక్కితి ॥ ప్రతి॥ చర॥ వనితనములలో పలవల యోచన-పట్టిన యోచనగట్టిగ తెలయు-నుట్టు ముదియదిట్టవరచిన-అట్టిగురువుని మదిలో బెట్టితి॥ ప్ర॥ గురుపూజలు గుట్టుగా జేసి-కుటిలబుద్ధిని బుద్ధిగా నిల్పి-మటుమాయ మనోవ్యాప్తబొంది యా-మాయగడుపుటకు మహిమతి మరచితి॥ ప్ర॥ పానుల పైపవ్వళించిన దేవా-బిలచి తెజివ్వని రారా-పామరులలో జేరనియ్యక - వేమారు వేడెదు బాలురాఘవుని॥ ప్రతి॥

50.—హిందుస్థాని కాపి-ఆదితాళము.

ప॥ రామవీర రాఘవా-యేమాయనా మొఱలు॥ అ-ప॥ నామాంతరము తలయగా నే-కామాంతక యిటు వచ్చిబోరా॥ రా॥ పన్నగాధివశయనా-నన్నాదరించు నాయనా-యెన్నరాని తప్పులు నా-మన్నలో యుంచితినా॥ రా॥ గర్వమే మోయెంచితినో-సర్వమెరిగిన మనోహరా-నిర్వహించిబ్రోవరారా - ఓర్వజాలనికనురా॥ రా॥ మానక మహానుభావా-అనుభవము చాలదురా-నేను నీవాడనుకోవో-నన్నేలయిటురావో॥ రా॥ తప్పులెంచబోకు తండ్రి-పుడమిలో నే జేసినంత-యిప్పుడె దారి

జూపి - చెప్పరాదనుచుగానరా॥ రా॥ తిరువళ్ళూరినివాసా - శ్రీరఘువరా శ్రీనాథ దెలిపి యిలు నా - మీరుగున్న దోటనేనుండి॥ రామ॥

51.— హిందుస్థానీఖ్యాజ్ - ఏకతాళము.

ప॥ వీరరాఘవా - నాయీ వన్నియు దీర్చవదేవా॥ అ-ప॥ నేరుగారా రావరవర - ఇటుదూరమిటుగా హరా వరము దనినాదా వరములివ్వరా - పదనలో జేర్చి - సారసుమగారా - సౌఖ్యములిచ్చి బ్రోవ॥ వీర॥ చ॥ కరుణజూడరా కర్తవులన్నియు - వహించి బ్రోవరా సద్గతిబెట్టక - నిత్యానిత్య చేసిన నన్నాదరించుమురా - మహాభక్తుల్మహాత్మ్యనాథా ఘనమగు శ్రీయుత మిమాహాత్మ్యయు - మోక్షముక్తి మీదే కాదా॥ వీర॥ నారాయణా హరా - మీ కన్నులజూడని కారణమేమి - కరములుజూపి దండముబెట్టితి - నరులకు ముందు నీయండ జేర్చవా - పదులకబ్బనో అఖండవాసా - నరుని బాధించుట లజ్జతనమా॥ వీర॥ పరమానందుడా - మీరేమి - జెప్పక నేయున్నారు - సాగనము లేనియీ సంసారమునుండి - భారము మోయుటంన మోరా - ధీరముగాయక ఘనసహరచితే - తరమగా దురక్షింప హారణా॥ వీర॥ శకటమేలరా - శకటాసురభంజనదేవా - మీ కటాక్షములుబెట్టక నన్ను - సంకటములకు బెట్టియున్నావు - నాకిటనుండి లెక్కి బిలువగా - కుంగటమున కే బుట్టించియున్నావో॥ వీర॥ యేమి కోపమో - చేయరాని పనియేమి జేస్తినో - స్వామియని వేడంగా - సాధులెందరో యేమియనంగా - జీవాత్మ వినగా నమ్మినందుకు - నాకు తేయు విగిడి మూరిగానుంటి - రక్షించవయ్యా॥ వీర॥ తిరువళ్ళూరివాసా - వీరరాఘవ వరభూషా - వీరులజంపితివి వేదమునికి గాను - ధీరుసగా జేయుగో రాఘవుని - మారుమోచనలు మరచిచేయురా - నాను తెలిపిచెప్పక - మాటజెప్పిపోరా॥ వీర॥

52.— ఆనందభైరవి - ఆదితాళము.

ప॥ యెందాక నే తాళుదునురా - శ్రీహరికృష్ణా - యిందుసి... నన్ను బ్రోవరా॥ అ-ప॥ కుందము జేస్తి మాకేదురా - నందనన్ద... జూచిపోరా - నిందలను తాళలేరా - నందానవసిత చోరా॥ యెందా॥ మంచిపదములివ్వరారా - మంజులభాషా - పంచబాణముగల ...

నిజాపరా - అందితముగా బోధితుడని - యెంచినన్నుననుగ్రహించవే -
వంచిబెట్టరానన్నుమీ - భక్తులనొకభక్తునిగా॥ యెంచవా॥ తిరుచిత్ర
మునివరా - నాటకాధారా - నేటికినాతోవచ్చి మాటలాడవేరా - నీకే
టికిదయరాదునాపై - మాటిమాటికి వేడలేదా - సాటిచెప్ప యెవరున్నా
రు - పేటిపైననానీవాదులు॥ యెంచవా॥ తిరువళ్ళూరిజనులకు శ్రీరా
ఘవా - కోరినిన్నే వచ్చియున్నారా - దూరుచేసినచేల శ్రీరాఘ
వునేవేళ - కోర్కెలన్నియు యీడేర్చి - కొలుతులే భక్తవత్సలా॥ యెం॥

53.—ఆహిరిరాగము - ఆదితాళము.

ప॥ పిలచిన పలుకవేమిరా - గోపాలబాలా॥ అ-ప॥ పిలచినప
లుకవేమి - తలచితే నీవురావదేమి - నలిపినలిపి నన్నారవేయుదు. ఇది న్యా॥
చర॥ యేమిమనస్తాపమోరా - నామీదనీకు - లేమి నన్నుతీరగచి - యూరా
మీనీభాగ్యములన్ని - రామీనామనవివిని - పోబిమీమీబుద్ధిదాసికి॥ పిల॥
ముద్దుమాటలాడరారా - ముద్దులకృష్ణా - బుద్ధిబుద్ధి తండ్రితండ్రి - సుద్ది
గానేవేడనైతి - వద్దునీకు పెద్దరికం - నిద్దురవిడచి గావుము రావా॥ పిల॥ వే
డుకొనిమే పాడనైతిని - పుడమిలో కృష్ణా - నాదురా శ్రీనాథముతో నీకు - ఏడు
వైగుడ్డ పులుముచుండగా - జడుదిగా నేనువచ్చితిలో - [illegible]
గతివిగదరా॥ పిల॥ తిరువళ్ళూరిలో స్థాపితముండిన - నాతండ్రి వాసుదే
వా - వేడుగానిన్ను దలచితినా - వుండిదోషములు చేసితినా - నేనుగాదు బా
క్కుముజూపితే - దూరిసెలవు జేయవయ్యా॥ పిల॥

54.—శంకరాభరణము - రూపకము.

ప॥ పార్థసారథీ భజనసేయవే - ఓ - పాపిమనసా॥ పార్థ॥ అ-ప॥
పార్థసారథీ భజనసేయక - వ్యర్థముగ కాలముగడిపెవేల - ఘోర్దసమూ
హాము యీశ్రీలపొందు - సర్వార్థమొసగుశ్రీవరమార్గము॥ పా॥ చర॥
పరమభాగవతుల సేవసేయవే - శ్రీరమారమణుని వరమువదమరచేతి
యుండనే - వరములొసగుధీరులకుతిరు - అల్లిక్కేణినివాసుడయున్నాడు -
నిరామయుడైన నరమృగరూపుడు - చరాచరముల కాధారమైయున్నా
డు॥ పా॥ దుష్టులకష్టములాయబుట్టినాడే - శిష్టులకెల్ల అష్టసంపద
లిచ్చియీడుకున్నాడే - కష్టబెట్టిభక్తుడిష్టానుసారమై - ముష్టికాసురునిపక్షి

యుంచినావు సృష్టికర్తవన్న సుజనులను-సర్వాభీష్టములిచ్చు ధాత్రీక ములేక॥ నా॥ [illegible]లోనెక్కసీదే-సుందరాకారయనుచు గోపింద్రులోఁబుట్టి తంటలు జేసినావే-చండాళిభూతకికె చంటిపాలు-త్రాగి [illegible] జేర్చినావు-[illegible] ప్రాణంబుకొన్న - భూమండల [illegible] రాముండ జేసేను॥ నా॥ [illegible] ఐక్యమైయున్నాదే-[illegible]జగములు జేసి [illegible] తిరుగుచున్నాదే-గురుని చేరి గుహ యోగ్యలోనిలచి- [illegible]గాయుండవే - కరుణానిధి మైన కంజాక్షి నాథుని-కోరుచు [illegible]ముండవే॥ నా॥ పక్షిరాజ్యను వరక్షించు రాయుననే-[illegible] నామపక్షమైయుండనవే-సాక్షిరాప్రియనుచు మోక్షప్రదాయకుడు - కుక్షిలో జగమెల్ల త్రిక్కినాపి నాను-దీక్షతో యున్న శ్రీరామనామ-స్మాత్రంగజమందు సర్వసాక్షి మై యున్నాడు॥ నా॥

౫౫. [illegible] - [illegible].

ప॥ నారాయణయని ప్రేమతో బిలువ-నేరమేమిగుటుగాను దేవా॥ అ-ప॥ నారాయణనీమంత్రమునోకను- సకలసామ్రాజ్యములు భావనచ్చును॥ నా॥ చర॥ [illegible] జేసి-సారమివ్వకున్నా పెకొని-సారసాక్షసీవన్ను తలపోందసి-జనులందరూ [illegible] దేల॥ నా॥ పరస్త్రీలతో చేరి భజించు నావు-[illegible] రాఘవలో - పరమా నందముపునమునగూడి వరిను[illegible]నో॥ నా॥ గొల్ల దేవకీ గర్భమునబుట్టి గొల్లవారిగోపులు మేపలేదా-గొల్లసతిసేనేమి దెచ్చిచ్చె నో మల్లికంసునిద్రుంచినదేవా॥ నా॥ ప్రహ్లాదుభక్తులుహరిహరియనగా నరసింగరూపుడై వెలయలేదా - భక్తునుసుకెంతో [illegible] భక్తినిగోలపినభాగ్యసంపద॥ నా॥ కౌసల్యపుత్రుడై కౌశికునిగాచి-తాటకినిసంహారించినదేవా కౌసల్యానినిన్నంతో [illegible]- నిన్నుకీర్తించనామమెత్తాతవనమా॥ నా॥ [illegible]భక్తులో భజించుచున్నానుదేవా - [illegible] జలజనాభా [illegible] జాలమేలరా॥ నారా॥

౫౬. [illegible] - [illegible].

ప॥ పిరరాఘవా యిటులరా-[illegible] - [illegible]రా॥

వీర॥ అ-ప॥ నీరజోదరనిన్నె నెరనమ్మియున్నా రా- ధీరాభసవనసంచా రాకళీచోరా॥ వీర॥ చర॥ కరుణాసముద్రమనియెనీవు కరిప్రహ్లాదులబ్రోచినావు-శరణన్న మొఱవినని కారణంబేమిదెల్పు - శరణుశరణునీపాదారవిందములకు॥ వీర॥ నిన్నువినాగతివేరేలేరు నన్నాదరించుటకు నన్నదిక్కెవ్వరు- నన్నగళయనా మెన్నాళ్లుయిాశ్రమ సేనెట్లోర్చియుంటును అన్నానుప్రసన్న॥ వీర॥ యెల్లకాలమునాతో వాదా యాజెల్లజూడ నీదిమాయగాదా-కల్లరిజనులుకారుబారుశాయ ఫుల్లాసమేూయేరా చల్లనికృపయుంచి॥ వీర॥ బాలురాఘవబలభద్రా నన్నేలుపిరూరుణ్యముద్రా - యీలాగున నన్నిడుములుబెట్టుట మేతోనామేలుమేలేసిన మ్మియు:డ॥ వీర॥

57.—రామా యెందనిడకైవిడలామా యను వర్ణమెట్టు.

ప॥ ఓరామానీనామరహస్యముదొరికెదెన్నడో॥ అ-ప॥ మహాయావినోదామర్మమెల్లెరుగుతును - నీమంత్రరహస్యముమర్మముజెప్పరాదా॥ రా॥ చర॥ నినుజూచుటకు వేరుపాయమెరుగను- ననుగన్నతండ్రి దీనిభద్రపరచుటకు-భజన జేయుచునున్నా పరాముఖముగా-నీవుయుండేదిధర్మమా॥ రా॥ యెంతైనజెప్పినవినవే-ఓమాయా హేలోకనాథా-పతివైనపరంధామా పాదారవిందములకు-పడితిసాష్టాంగముగా పాదివచ్చిజెప్పుతువని॥ రా॥ నీవైననాతొక్క మాట జెప్పిపోరాదా-నన్నాదరించెటివాడా జేసినపాపముతొలగునని జేసితి- పూజనీకుజాగుశాయునన్నుబాధపరాయణా॥ రా॥ బహువిధములనన్ను పరిశోధించితివి- నా బాధ తీర్చినవాడా-బాలురాఘవుడు భజన జేయుచున్నాడు-భయమును:చవద్దురా కలుషసంహారణా॥ రామా॥

58.—హింమస్థానికాపి-ఆదితాళము.

ప॥ దశరథతనయా-శ్రీరామచంద్రా॥ అ-ప॥ దాసునియేలుమా - దశముఖవినయా॥ దశ॥ చర॥ పశుపతివినుతా పాహిమాం శ్రీరామచంద్రా-కుసుమకుంకుమపుష్పా కూడిరావయ్యా॥దశ॥ దోషములెంచక శేషశయనా- వేషగాడవురా వేడ్కతోరారా॥దశ॥ నీవంటిప్రభుదము నావంటిలోభికి-అంటునావైకుంఠవాసాఅఖండతేజా॥దశ॥ నీసుఖ

వేగోరిన రాఘవదాసుని-దుఃఖముల్ దీర్చరా సుగుణా నిర్గుణాకారా॥ దశరథ॥

59.—ఆహిరిరాగము-చాపుతాళము.

ప॥ కందివరదా కంచివరదా-మంచిమాటలాడరాదా॥ అ-ప॥ సంచితకర్మములనుద్రుంచుచు-పంచ జేరియున్న దేవా॥ కం॥ చ॥ అమ్మ పెరుందేవమ్మకు మీ సొమ్ములిచ్చెదరాదా-ఆకొమ్మకు దయరానిదేమో-యీ మాత్రమైన మీ వాడగాదా॥ కం॥ వెంకటాద్రిస్తోత్రపాత్ర-మంగళము గబ్రోవు శ్రీశా-యింక నపరివంక బోదు పంకజదళనేత్ర పాహి నేశా॥ కంచి॥ శరణుభక్తపరిపాలా కరుణజూపు కాంచనచేలా- తరుణమిదే దారిజూపు తులసి వనమాలధరించిన శ్రీలోలా॥ కం॥ రాఘవదాసపోషభూష-రఘుకులోద్భవ మానుషవేష-రాక్షసకులమదశోష-పక్షివాహన క్షీరాబ్ధిశయనా॥ కంచి॥

60.—మోహనరాగము-చాపుతాళము.

ప॥ రాఘవా మీకృపరాదా-నన్ను రక్షించే ధాతవుగాదా॥ అ-ప॥ రాకుండె రాగద్వేషములుబోవే-వైకుంఠవాసా మీదయరాదా నిన్నే॥ రా॥ చర॥ పుట్టిపుట్టి చావనేల-నన్ను భువిలో బుట్టకజేయు వేళ-కొట్టి తిట్టినదిక్కు నీవే-పట్టినపట్టుతో పదవికి జేర్చవే॥ రా॥ సంసారమనెడు బురదలో చిక్కి-హింసకోర్వ నీకె మొక్కి-హంసగమన ఆరు మూటినాటి - అంతరంగభక్తి నిచ్చిబ్రోవు హరి॥ రా॥ ప్రేమతో నినుబిలువగంటి-ప్రేమ యుంచుమన్న వినుకొంటి-క్రమముతో మీ నామభజన యుండ శ్రమ తెల్ల మాన్పి నాభ్రమదీర్చమంటి॥ రా॥ వీక్షారణ్యసదయా-రక్షో రాఘవదాసహృదయా-మీ ఆక్షణము సేవింప వేగవచ్చి-భక్తిభిక్షమివ్వ వేమునింద్రులకిచ్చినట్టు॥ రా॥

61.—రాగము-బ్యాగ్-ఏకతాళము.

ప॥ శ్రీనివాసా అలమేల్మంగేశా శ్రీవెంకటేశా॥ అ-ప॥ శ్రీ శ్రీనివాస నిన్ను-చింతన జేయు-నేనెంతటివాడను శ్రీశ్రీనివాసా॥ శ్రీ॥ చర॥ శిలను పాదమునమిచ్చిన ఘనా-కులదేవభవహరణా - పలుకే బంగారమాయెనా శ్రీశ్రీనివాసా॥ శ్రీ॥ స్తంభమున జనియించి డింభకుని వధించిన-

యంభోరుహనయనా శ్రీశ్రీనివాసా॥ శ్రీ॥ యెల్లప్రాణులకు యేపైనిల
చియున్న-నల్లనయ్యానుగన్నయ్యా శ్రీశ్రీనివాసా॥ శ్రీ॥ తిరుమలపుర
వాసా-భ్రమతమాన్పుజగధీశా-పరమపదనివాసా శ్రీశ్రీనివాసా॥ శ్రీని॥
రాఘవదాసాధారా-రఘువర ధీరశూరా-రాకపోకశాయవేరా శ్రీశ్రీని
వాసా॥ శ్రీని॥

62.—రాగము-కల్యాణి-రూపకము.

ప॥ ఏలయీలాగుభ్రమజెందితిరిగేవు-యెంతజెప్పిన ఛీఛీ నీబు
ద్ధిమానవు॥ అ-ప॥ మేలగు శ్రీతారకనామమును-శీలగుణములు చింతించిన
జాలు॥ ఏ॥ చర॥ కలడుకలడు రాముడుస్థిరమతులకు-కలవరపడేదేల నే-
బలుడురావణునిబలములన్నిగూల్చిన ప్రభలుడైన పట్టాభిరాముడుండ॥
ఏ॥ నీలకంఠప్రియుడు చల్లనిరూపుడు-మెల్లనబోయితుదే-శిలనుప్రాణము
నిచ్చి శివచాపముద్రుంచి-జలధికన్యను పెండ్లాడినశీలుడుండ॥ ఏ॥ పెం
డ్లాముబిడ్డల సతమని మదినమ్మి-దండిబాధపడేదేల నే కొండనెత్తిగోవు
లరక్షించిన-అఖండమూర్తియైన తాండవకృష్ణుడుండ॥ ఏ॥ హద్దుమీరి
వచ్చేయముని హతముజేసు సదా స్మరణశాయవే-ముద్దుమామునుజూపి
ప్రహ్లాదభక్తుని-పద్దులీజేర్చినసరసింహామూర్తియుండ॥ ఏ॥ అపుడపుడు
నీబాధవారికి విన్నవించు-యెపుడైన బాధదీర్పనేత్రోవ పుష్పశాయడే-త్రో
వనీడవాడే చెప్పెడుమాటవినవే రాఘవదాసు॥ ఏల॥

63.—శామారాగము-రూపకము.

ప॥ శ్రీరామ రామరామ-రామరామ రక్షించుమా॥ అ-ప॥
వాయుపుత్రస్తోత్రనామా-ఓ-ఓ-రామా॥ శ్రీ॥ దశరధనంద దశముఖ
ఖండా దాస హృదయానంద-ముకుందా-దాసమందారా నాశముంచ
కుడా-ఓ-ఓ-రామా॥ శ్రీ॥ పార్వతిమంత్రా పరమపవిత్రా సర్వజనను
దంత్రా మిత్రా-నా సేరము పోగొట్ట నీనామమంత్రమే-ఓ-ఓ-రామా॥
శ్రీ॥ సీతాస్మరణా వేదకారణా విభీషణా భరణ-ధారణా వీనులలరవిను
నాడు మొఱలను-ఓ-ఓ-రామా॥ శ్రీ॥ ధరణిశ్రీరాఘవరామానుజదాస
దేవ-కరుణజూడరాకరుణాకరా-ఓ-ఓ-రామా॥ శ్రీరా॥

64.—శ్రీరాగము-ఆదితాళము.

ప॥ రారా రారా-వీరరాఘవా రాఘవా॥ అ-ప॥ వీక్షారణ్యక్షేత్రనిలయా-వీరరాఘవ దేవ దేవ॥ రా॥ చ॥ నేనెంత వేడిన యేల లేచి రావు-వంతమా నాతో యెల్లనారికి తంత్రి॥ రా॥ కర్మవ్యాధులకు కర్తవు నీవే-సుర్మమేల నావార్తను వినిమి॥ రా॥ కనకవల్లీప్రాణనాథ వినోదా-ఘనుడ వినమ్మితి శ్రితజనోద్ధారా॥ రా॥ రాఘవదాసహృదయ నిరంతరా-నాగశయనా యెవ్వళూరి సుదంత్రా॥ రారా॥

65.—పున్నాగవరాళి-రూపకము.

ప॥ రాఘవ వీరరాఘవ-నాకే కోరిక లేక జేయు॥ అ-ప॥ రఘువంశాధిప నీకు-దీర్ఘదండంబిడితి॥ రా॥ చ॥ శాలిహోత్ర ఋషి యాత్ర-మందు శయనించి-మేలిమిగా వచ్చువారికోర్కెలిచ్చి రక్షించే॥ రా॥ వీక్షారణ్యవాసా యేనక్షత్రమున బుట్టితినో-యీ క్షణమందు సేవకలిగె రాక్షసకులశిక్షా॥ రా॥ వరతిరువళ్ళూరీశా ధర రాఘవదాసాధీశా-కరిరాజు నేలిన కరుణ మరచినావో శ్రీశా॥ రాఘ॥

66.—ఆహిరి-రాగము-ఆదితాళము.

ప॥ కోరిక కారాదు-మనసా-ఊరకుండరాదు॥ అ-ప॥ కోరికలన్నియు తెగగోసేదారి-కలిగుండగ గురుసాక్షిగ నీకు॥ కోరి॥ చ॥ హరిదాసులై తిరుగు వారిపంచ జేరియుండు-ధారా సుతాదులవస్థల దాట హరిభజనసంపత్కరమైయుండగ॥ కో॥ పరమసంతోషానమునిగితే యమవేదన రాదు స్థిరమా-దేగము యిప్పట్లో నీకు మారుతినుతుని మరిమరి వేడవే॥ కో॥ రూపిల్లనీవైననన్ను భ్రమింపజేయకవే దావుగాయుండి-యీ తక్కిడవలను తప్పించితే మాయప్పడౌతువు॥ కో॥ గురుమహిమను గన హరబ్రహ్మాదులతరమా-గురుడే సర్వము తానైయుండగ-గురిబట్టి నీవు గుట్టుగాయుండవే॥ కో॥ నిన్నేమనవచ్చు నీకన్న హెచ్చెవరు-అన్ని జాలములు నీవద్దున్నది-సన్నలసట బెట్టుటవచ్చేదేమి॥ కో॥ గురుడన్నెవరు రాఘవదాసుని రీతిగా - ధ్యానధ్యానికి దెచ్చిన వరమాంబళిగురుడాధారమైయుండగ॥ కోరి॥

67.—సావేరిరాగము-అటతాళము.

ప॥ జయవీరరాఘవా॥ అ-ప॥ జయ వీరధీర శూరసీర-జోడర హాకేసర్మలాకారా॥ జయ॥ చ॥ కోరితినిన్ను రాకోరికలకు ముందునిల చి-కొంత తేనివదవనివ్వరా॥ జ॥ పన్నగశయనా జననమరణము నే-జాఘ్య ము జగతిలో రానీక చెయ్యుమి॥ జ॥ వీక్షారణ్య నిలయా- ఈక్షణంబున ర క్షించకున్న దీక్ష చేసాధింతు నిన్ను॥ జ॥ హృత్తాపనాశనీ చిత్తమందు నిల చి-దుస్సంగములను పారద్రోలవే॥ జ॥ నిన్నెన్నతరమా కన్నతండ్రీ కరు ణాజూడు-యెన్నెన్నో జన్మమెత్తివచ్చితి॥ జ॥ తిరువళ్లూరిశా తీరుగ-రాఘ వదాసుని చెరవదలి జేర్చుకోరా॥ జయ॥

68.—శ్రీరాగము-అటతాళము.

ప॥ పక్షివాహనమెక్కి పారిరా రా-నీపక్షము నేనురా॥ అ-ప॥ పక్షము నేనురా రక్షకా యీ వేళ-పక్షముంచి బ్రోవరా దాక్షాయణీ స న్నుతా॥ ప॥ చ॥ పరమకల్యాణ ప్రార్థించ ప్రార్థించ-పరవశుడైయున్నా రా-పరవశుడైనరచితి పరనారీధనసుతులను-కరములెత్తి మ్రొక్కేను రా చరణారవిందములకు॥ ప॥ చాలుచాలు యీసంసారమందు-నే నిల చి నేనీదజాల అలుబిడ్డలవలలో-అల్లాడబెట్టక శీలుడైన గోపాలబాలచం ద్రా॥ ప॥ వరతిరువళ్ళూరి లంకయ్యవీధివాసా-శ్రీరుక్మిణీప్రాణేశా శర ణుజొచ్చియున్న-రాఘవదాసుని సరగున బ్రోవరా యీశస్తుతేశా॥ ప॥

69.—ఖ్యాగ్-రాగము-ఏకతాళము.

ప॥ రాఘవాయన వేమనసా॥ అ-ప॥ వీరరాఘవ రాఘవ రాఘవ రాఘవ॥ రా॥ చ॥ రాఘవాయని చింతన జేసిన-దుర్గుణములు చెంతరా నీదు॥ రా॥ పదునాల్గులోకము బ్రస్తుతించె-శ్రీనాథుని దశరథసుతుని॥ రా॥ నవరంధ్రములు నణచిజూచె-రవినినవనీతచోరుని॥ రా॥ రాఘవదాసు హృత్కమలమున-రగులుతుండె తారకనాముని॥ రా॥

70.—పున్నాగవరాళి-చాపుతాళము.

ప॥ పరస్త్రీలపొందేలనే-ఓమానస-పరవస్తుని గానవే॥ అ-ప॥ మరుజన్మమెత్తని మార్గము వెదకి-మరువకే శ్రీహరినిమమత చేఓమానస॥

ప॥ చర॥ కడుద్వారమునబడి యీజీవుడుకష్టమొందినాడే-పుడమినిమరచిపురుషోత్తముని పైబుద్ధినిలిపినీవుపాడుచుండవేమనసా॥ ప॥ చుట్టపట్టములచెరదీసి పట్టినపట్టువిడువక వేవట్టిమాటలచే-వాసవునివదలిపుట్టుధన్యకోకవట్టిమాయలేమనసా॥ ప॥ చూడచూడ వేరుచూడ్కులుమీరు వేసికడతేరుపాదుభార్యబిడ్డలవల్ల-నేమిసుఖముపాడైపోతెపరమానందము మనసా॥ ప॥ హరిదాసులపాదయేమారకహరినిస్తుతించుచుండవే-దారిదెలసికడతేరవలసితె రాఘవదాసునికలచియుండవేమనసా॥ పర॥

71.—కామారాగము-రూపకము.

ప॥ నాగారివాహనా-భోగిభుజగన్మోహనా॥ అ-ప॥ యీకారణ్యావనకసకవల్లీహృత్పురణా॥ నా॥ చర॥ దనుజమర్ధనారావణానుజపాలనా-మనుజులగొల్వనినుజపియింతు శ్రీజనార్ధనా॥ నా॥ పద్మలోచనా సర్వాత్మవిచారణా-పద్మముఖిపాపుచుండుపాపవిమోచనా॥ నా॥ కలలైనరావా నాతలవ్రాలుదీయవా-కులహీనులనమ్మి గుణకథమరచితి॥ నా॥ శంఖచక్రహస్తా శంకరవినుతా-యింకదయరాకుంటె యెవరివంక బోదురా॥ నా॥ మణిమయపుష్పామాని ఆనందబాష్ప-గుణితములెంచి జూడకఫణిచలాధిప॥ నా॥ వీక్షారణ్యాక్షేత్రాదీశా రాఘవనుచరితా-పక్షివాహనా శాలిహోత్రహృత్పాలాక్షవినుతా॥ నా॥

72.—సరసాంగి-ఆదితాళము.

ప॥ సుందరరాఘవా-నీవిందురారా॥ అ-ప॥ కందురనీమోము కనులకింపుగను॥ సుం॥ చర॥ మంధరగిరిధరాభక్తమందారావరా-మందురాతలకెక్కే యిందిరాహృదయానందా॥ సుం॥ ఇంపురానీ నామమేమిసొంపురా రామా-కంపుర యీదేహముఅంపురభక్తస్నేహము॥ సుం॥ మంగళప్రదాయక సత్సంగశుభదాయకా-శృంగగాంఘ్రియుగభృంగిమానసరాగా॥ సుం॥ రంగురాంబరధరాభంగుమూసిచూడరా-కుంగబెట్టకరారా అంగనామణిసారా॥ సుం॥ శ్రీశాశ్రీరాఘవదాసార్పితదేవా-యీశస్తుతనీసేవకోరినమహానుభావా॥ సుంద॥

73.—శంకరాభరణము-ఆదితాళము.

ప॥ ఎందుకింతవాదు-యెంతవేడినరావు॥ అ-ప॥ కంతుజనక ర

వ్వంతసేవ్ర-ముందునిలచినన్నందుకోరా॥ ఎం॥ చర॥ భక్తులహృదయా-వచిక్కితిఘోరక్తపోషకరారా-భక్తికొఱకు అర్థరక్షగామున్తనిచ్చిబ్రోవరా శ్రీకరా॥ ఎం॥ సాధుసంసేవితాచాలా మీపదములుగొలచి శ్రీలోలా-యాధరలోమైపురచి మాధనామీనిన్యపడవిభాండగోరితి॥ ఎ॥ నిలచితిమీశౌర్యమెక్కడవో నీలజీమూతవర్ణాబిలచితి-కైంకర్యముజేర్చునికలచియుండి నామొఱాలకించు॥ ఎం॥ మీకన్నగానాకుభయమా మీకేమెరుకనాశ్రమా - తీరుగరాఘవదాసుకోరినతిరువళ్లిక్కేణిపార్థసారథే॥ ఎందు॥

74.—తోడిరాగము-రూపకము.

ప॥ యేమిసేతురారామా-యెటులతాళుదు॥ అ-ప॥ స్వామిటుమురారా ముద్దుమోము జూవరా॥ యే॥ చర॥ భువిలోజన్మించి నేనేమిగంటిరా-భువనరక్షకా నాకెవరున్నారురా॥ యే॥ నినుజూడకను నామనసునిల్వదే-కనులజూడరా ఓయినకులోత్తమా॥ యే॥ నిందజేసినీవెందుబోతివి-సుందరకారా యింతపంతమ్యాలరా॥ యే॥ యెంతవేడినసికింతపరాకా-అంతరాత్ముడా నేనెంతవాడరా॥ యే॥ రాఘవదాసార్చితరాగరహితా-యేవగనెంచిబోతివయున్నావురా॥ యేమి॥

75.—సావేరిరాగము-రూపకము.

ప॥ నరసింహ నీనామామృత-సారమేమదిగోరు॥ అ-ప॥ నరసిజదళనేత్రదేవ-సన్నుతా సౌందర్యగాత్రా॥ న॥ చర॥ నేరకజేసినతప్పులుమానజనకమొంచియుండుట-మరియాదగాదుమాధవమదుసూదనా॥ న॥ సుఖసాగరనినునమ్మితిముఖమిచ్చిమాట్లాడుసమ్మతి-యికనీదయరాగానిదేమో యీశ్వరాజగధీశ్వరా॥ న॥ నమ్మితిమీనామమిదిగో నారసింహనన్నేలుకోమి-కమ్ముకొనిశత్రువులురాగచీల్చి కాల్చివేయుమిరమణా॥ న॥ మూర్తినీతోవిన్నవించినట్లు సంకీర్తనలో జేర్చుకొండి-చేరితిచెరవిడపించు పాపార్తిభంజనసత్కీర్తి॥ న॥ రాఘవరామానుజదాసునిరక్షాశాయకజగధాదారా-ఖగవాహనమార్గముజెల్పు నుగుణనిర్గుణాసూరసంహారా॥ న॥

76.—చెంచురుటి-రూపకము.

ప॥ నమ్మితి నమ్మితి-రాఘవరాజా॥ న॥ ఇమ్మహిలో జన్మమెత్తి సహించక సంకటము॥ న॥ చర॥ అల్పుడనిమనస్సున విడల్వ మోహాహోహో రాజా-కల్పవృక్షమా మీరుండగ అల్పులు రానియ్యరని॥ న॥ నిన్ను వినాయితరుల నెన్నడు నుధ్యానించను-సన్నెలయున్నడో యెన్నడో ఓ నారాయణా॥ న॥ సంసారఘోరాంధకారములో జిక్కి-కంసారి నిన్ను వేడఖండించుకుకడ తేర్చుము॥ న॥ స్వామినాపై కోపమా నేజేసినపాపమా-యేమిసేతు శోభాన నేనుంటునాని సేవనే॥ న॥ వీక్షారణ్యక్షేత్రమున రాక్షసుల శిక్షించిన-దాశరథుణి నన్ను తా రక్షించుని దాసుడైతి॥ న॥ రాఘవరామానుజదాసహృదయ తేజ-బిరుద ప్రత్యక్ష బీదవాహ సహించను॥ న॥

77.—హిందుస్థాని-క్యాల్-రాగము-ఏకతాళము.

ప॥ శ్రీరాఘవా నీకరుణ రాక-మనములణగదే॥ అ-ప॥ వేగమే బ్రోవరా వేడిమి తాళరా-దేహపోషణలుంటె యేగతిబోదు నాకుసద్గతి జూపు॥ శ్రీ॥ కాష్టమువరకీ చుట్టాలువత్తురు-నాయిష్టపరిపాలన నాకష్టము లీడ్చురా నాతో చేష్టలేలరా॥ శ్రీ॥ చిక్కితిసంసారమున ప్రక్కనుండి దేర్చుకోరా-సాక్కితిసంకీర్తన బాడి హక్కులుంచరా దిక్కులేకయున్నారా॥ శ్రీ॥ వట తిరువళ్ళూరి వాసుడా నిరతము-వరమిమ్మా భక్తివదలక రాఘవదాసుకుమందిభాగవతులకు॥ శ్రీరా॥

78.—చెంచురుటి-చాపుతాళము.

ప॥ రారారా రావీరరాఘవ-రాఘవా దేవ॥ అ-ప॥ వీరరాఘవదేవా వీరరాఘవదేవా॥ రా॥ చ॥ పరమదయాకరా భక్తిమతనీపైబుట్టి-బ్రస్తుతించదనిస్తుల వైభవమూర్తీ-ఓవైభవమూర్తీ ఓవైభవమూర్తీ॥ రా॥ కనకవల్లిమనోహరా నిన్ను విడచి నేనుంటునా-నిమిషమైన నిగమగోచరా-ఓనిగమగోచరా ఓనిగమగోచరా॥ రా॥ శ్రీతులసీదళధామా శృంగారనామా-కలచినాతో మాట్లాడకున్న కారణంబేమి-కారణంబేమి దేవ కారణంబేమి॥ రా॥ కపటచిత్తము నాపై కారాదు దేవదేవా-అపరాధినా నెపములెంచక ఆపత్ బాంధవా-ఓ ఆపత్ బాంధవా ఓ ఆపత్ బాంధవా॥ రా॥ ధరణిశ్రీతిరువళ్ళూరి రాఘవదాసుని-కరుణించి రక్షించు భగవత్ భక్తజీవనా-ఓభక్తజీవనా ఓభక్తజీవనా॥ రా॥

79.—శ్రీరాగము-ఆదితాళము.

ప॥ కృష్ణాకృష్ణా లేచిరారా॥ అ-ప॥ కృపయుంచిబ్రోవరా కృ॥ చర॥ గోకులబాలా గోవిందలోలా-చిక్కియున్న నన్ను గ్రక్కున యేలుకో॥ కృ॥ దేవకీవసుదేవతనయుడై పుట్టి-పూతకిపాలిం ప్రాణము బుక్కిట బట్టి॥ కృ॥ అరవిందలోచనా ఆశ్రయించియున్న-అరమర లేలరా అసురవందితపారా॥ కృ॥ సర్వము నమ్మియున్నారని మెచ్చి-సర్వేశ మీపద పంకజము లేకోర॥ కృ॥ వాదేలరా శ్రీరాధామనోహరా. ఆధారము లేకయీ ధరలోనున్న॥ కృ॥ రాఘవదాసపూజిత చరణా-రాకపో చెయిసంకటహరణా॥ కృ॥

80.—పున్నాగవరాళి-ఆదితాళము.

ప॥ శ్రీరామరామరామాయనవే-ఓపాపిమనసా॥ అ-ప॥ నీమముతో శ్రీరామనామము-కోరి పఠించి సద్గతి నందుమెప్పుడు॥ శ్రీ॥ చర॥ తొల్లి జన్మమున జేసిన కర్మము హరియించు శ్రీరామనామం-మళ్లీ జన్మానికి రానియ్యదు మహోన్నతమైన నామం-వెళ్లిపోవగ వెంటవచ్చి వాని అల్లాడక యోగ్యులతో జేరి॥ శ్రీ॥ ముక్కోటి వేల్పులు మును పూజించె చెడుమూలమైన గురునామం-తక్కువ లేని సంపదనిచ్చును స్తుతించుచు తారకనామం-పుక్కి స్తంభమున వెడలిన హరిని ప్రక్క చేరినీవు మొక్కుచుండవే॥ శ్రీ॥ శివదేవులు తమదేవికి ఉపదేశించిన మంత్రం రామనామం-జీవకోట్లమెచ్చదయనిండియుండు ను జీవితమైన రామనామం-పావనముగా రాత్రిని పాడివేడుచుంటె సేవనిచ్చును కూడియుండవే॥ శ్రీ॥ ధరణిలో రాఘవదాసుని దాసుగా దెచ్చింది శ్రీరామనామం-సూర్యకులమున చంద్రుడై వెలసి తాటకిమర్దించిన నామం-కరుణతో భక్తులగాచె మంత్రమిది మరచి నిదుర బోకే మమత చేసినీవు॥ శ్రీ॥

81.—హిందుస్థాని-సిర్యా-అటతాళము.

ప॥ శ్రీరాఘవా అనంతరూపా పంతమేలనాతో॥ అ-ప॥ ఇందు రాదా దశరథ-ముద్దుల కుమారా॥ శ్రీ॥ చర॥ తల్లి తండ్రి అన్నదమ్ములు లనీవనినమ్మియున్న-తల్లడిల్లగ నన్ను బ్రోయ నాయమా రియుందనా॥ శ్రీ॥ వేడగానే వేడుకగాను వాడనైయున్నారా - నేడు కొల్చి పరజూడ

తేప్పరా॥ శ్రీ॥ మటుమాయలో ద్రోచితేను పట్టువిడువనురా-వటదళ
సుచేలపట్టి అగడుపాలైతిరా॥ శ్రీ॥ కనకవల్లీశా యింతటిఘనుడవని దేవా-
మునచునయెంచక పోతిమాధవా మధుసూదనా॥ శ్రీ॥ రాఘవదాసహృ
దయభక్తమానసోల్లాసా-నాగలోకశరణ్యా దాసోహంసదా శ్రీశా॥ శ్రీ॥

82.—శంకరాభరణము-ఆదితాళము.

ప॥ కరుణానాపైగల్లనేరమా శ్రీకంచివరదా॥ అ-ప॥ కరుణాభ
వభయహరణామిావద-చరణములే నమ్మితికరిగిరిచరణా॥ క॥ చర॥ సర
గునవన్నేలరా రాసద్గుణాభరణా-సరసనేయుండరామరుగునబడియున్న-
మార్గముదెలియకజరుగుకర్మములు అంటకచెయ్యిక॥ క॥ పేదలసాధుల
పాలిటి ఆధారుడా-ప్రీతితో నన్నేలేటిధాతవనుచు మదిలో-దలచితి భూ
తలమందున జన్మమువలదు॥ క॥ నీమహిమదప్పనివారికి శ్రీకంచివరదా-
నిత్యజీవనముదారికి కామూగ్నినన్నుగప్పసమయమున-తామదమెంచ
కదయతోగుప్పు॥ క॥ నమ్మినారదపాత్రి శ్రీకంచివరదా-మర్మమేరా
సుజనమిత్రా నిన్నుసమునన్నుంచరానేత్రా-నీకెమ్రొక్కెద నీరదగా
త్రా॥ క॥ తిరువళ్ళూరిలోజన్మించినరాఘవదాసు-భటునేలవో శ్రీపెరుం
దేవి హృదయనిరంజన-శీఘ్రముగా వేసన్నుంగళంభవతు॥ కరు॥

83 —చక్రవాకం-అటతాళము.

ప॥ బిలచితి రానోటదలచితిరా-శ్రీరామకృష్ణగోవిందాయని వే॥
బి॥ చర॥ నిలచికలచినాతో మాట్లాడకున్నావు-అలసిసొలసియుంటె పో
ట్లాడేవునీవు॥ బి॥ శంఖచక్రగధఖడ్గశార్ఙ్గహస్తా-పంకజాక్షభక్తపాలయ
మాంయని॥ బి॥ సభలోద్రౌపతి మానముగాచిన-తండ్రి అభయమన్న
నీకృపయుంచిబ్రోవు॥ బి॥ యితరమందు యేచింతయు లేకను-నిశ్చింత
తోనీపద భజనజేసుకొని॥ బి॥ గజరాజుమకరిచేగాధజెందిబిల్వగా-ద్విజ
రాజునేలిన సుజనమానసమిత్రా॥ బి॥ వరతిరువళ్ళూరి వాసకృష్ణపర-
వాసుదేవ శ్రీకనకవల్లీనాథా॥ బి॥ భాగవతులపాదసేవజేయుచున్న-రా
ఘవదాసునిదాసుడననుపించు॥ బిల॥

౮౪.—నాదనామక్రియ-ఏక తాళము.

పెరుమాళ్ పట్నపురాధిపుడైనకృష్ణమందిరముగట్టెదెన్నటికో-వేరుజన్మము రానిమార్గము వెదకినుస్థిరమతిగాయుండే దెన్నటికో॥ పె॥ శ్రద్ధలేనియాపురజనులకుహరి శ్రద్ధగల్పించే దెన్నటికో-ఒద్దికతో జేరి శ్రీహరికథలు ముద్దుగాపూజించె దెన్నటికో॥ పె॥ హరిదాసులపాదధూళినా శిరమున దగిలియుండుటనా కెన్నటికో-హరియునిపొగడని అహంకారులతో- చేరకయుండే దెన్నటికో॥ పె॥ గోవర్ధనగిరిగొల్లుపుకూటమున-గొలువైయుండే దెన్నటికో-కోరికలన్నియు గోపాలునితో-కుదురుగ జెప్పె దెన్నటికో॥ పె॥ కామక్రోధమదమత్సరములు-మరచియుండుట నాకెన్నటికో- కామునిరూపు కాలిపోయ్యేటట్లు-కాలాగ్ని జేసే దెన్నటికో॥ పె॥ తిరువళ్ళూరిస్థాపితహరిభజన-నాసకృష్ణునికృపగల్గే దెన్నటికో హరిభజనకూట హరిభక్తరాఘవ-దాసుడైయుండు నాకెన్నటికో॥ పె॥

౮౫.—హిందుస్థాని-ఫ్యాగ్-ఆదితాళము.

